Registered No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 29 ★ మదరాసు 26-4-42 ఆదివారము MADRAS, SUNDAY APRIL 26, 1942 ★ No. 26

315367

భావసంచారి
తమాషా-ఖులాసా

బర్మాలో
జపాను విజృంభణ

"మా సమస్యలను మేమే పరిష్కరించుకొంటాము"

ఇటు సామ్రాజ్యవాదులకుగాని అటు దాడివచ్చు శత్రువుకుగాని భారతీయులు లొంగరు

అహంభావము ఆత్మసంతృప్తితోనిండిన క్రిప్సుప్రకటనలకు పండిత నెహ్రూ ప్రత్యుత్తరము

స్వతంత్రభారతదేశమే బ్రిటనుకు సహాయముచేయునను హెచ్చరిక

కలకత్తా, ఏప్రిలు 25:—

ఈవారాళ సాయంకాలం కలకత్తా విశ్వవిద్యాలయం సైనుసూన్సులరు బి. సి. రాయి గారి గృహంలో పత్రికావిలేఖరులసభలో జరిగినది. ఇటీవల లండనులో క్రిప్సుగారు చేసిన ప్రకటనను విమర్శిస్తూ ఆ సభలో నెహ్రూగారీలాగు చెప్పారు.

"కాంగ్రెసువారు భారత స్వపరిపాలనమునుగురించి యిపుడు బ్రిటను దొరతనమువారికి యేలాటి సూచనలనుకూడా చెప్పుకోరు. మాకు భగవంతుడిచ్చిన వివేకమునను కష్టసహనశక్తితోను మా సమస్యలను మేమే పరిష్కరించుకుంటాము. మాకు కలగనున్న ఉపద్రవములను మేము యెదుర్కొంటాము. భారతజాతి అంతరించిపోయినారే కాని అహంభావముతో కూడిన సామ్రాజ్యవాదులకుగాని కొత్తగా ఇండియానిమిత్తి యుద్ధానికివచ్చే మరే దేశంవారికిగాని మేము లొంగము.

తిగతులు సౌమ్యంగ మారినవా?

కాను ఇండియాకు రావడంవల్ల ఇండియాలో స్థితిగతులు వెనుకటికంటే చాలా బాగుపడ్డాయని క్రిప్సుగారన్నారు. ఇది యెంతమాత్రము నిజముకాదు. విభేదాలు వెనుకటికంటే యిప్పుడే చాలా అధికమయినాయి. నూతన పరిస్థితులు చాలా అధికంగా యిప్పుడు కలిగాయి. వాటి నెదుర్కొనుటను గురించి మేము ఆలోచించేలాగు అవి మమ్ములను బంధిస్తున్నాయి.

సహాయమంటే యేమి?

మేము యేమిచేసినప్పటికి ఇండియాలో బ్రిటిషువారు చేస్తున్న ప్రయత్నాలలోను వారికెంతమాత్రము సహాయము చేయ్యము. సహాయమనే పదమును వుపయోగించినంతకే వీలులేదు. ఇది వారికి అడగివుండడం గాని సహాయంచెయ్యడం కానేకాదు. ఇండియాకు స్వాతంత్ర్యం కలగడమున్నూ ఇండియాలో స్వాతంత్ర్యము కలజాతి ప్రభుత్వము యేర్పడడమున్నూ జరిగితే గాడు భారతీయులు బ్రిటిషువారికి తోడినయెడల అని నిజమైన సహాయ మవుతుంది. ఒక స్వతంత్రదేశంవారు మరికొక స్వతంత్రదేశంవారికి చేసే తోడ్పాటు మాత్రమే సహాయ మనబడును. ఇండియాకు కిపుడు స్వాతంత్ర్యము లేదు గనుక యిపుడు భారతీయులు బ్రిటిషువారికి తోడ్పడిన యెడల అది వారికి లొంగిపోవడమే అవుతుందిగాని సహాయం చేయడం కాజాలదు.

బాధ్యతవహింప వెనుదీయలేదు

"బాధ్యతను వహించుటకు భారతనాయకులు వెనుకదీశారు" అని క్రిప్సుగారన్నారు. బాధ్యతనంతా మాకు వశపరచవలెనని మేము కోరితే బ్రిటను దొరతనంవారే వెనుదీశారుగాని బాధ్యతను వహించుటకు మేమెంతమాత్రము వెనుదీయలేదు. దేశరక్షణమంత్రి పదవిని దుర్గాణాలను ఆహారపదార్థముల పంపిణీలను పెట్టించుటకు బాధ్యత వహించవచ్చును. అని క్రిప్సుగారన్నారు. ఆహా ఎంత గొప్పబాధ్యత? ఈ బాధ్యతను వహించుటకు మే మంగీకరిస్తామని క్రిప్సుగారు కొంతమాత్రము వూహించగూడదు.

"బ్రిటను ఇండియా దేశాలకు యేవిషయంలోను కూడా యేకాభిప్రాయం లేదు." అని క్రిప్సుగారు చాలా స్పష్టంగా నే చెప్పారు.

కాలం మారుతూవుంది

బ్రిటిష్ రాజకీయనాయకు లిప్పుడుకూడా భారతీయులకు తామే వుద్ధారకులమనే ధోరణిలోనే మాట్లాడుతూ వుండడం నాకు చాలా ఆశ్చర్యమును కలిగిస్తూ వుంటుంది. ఇండియా దేశంలో వివిధపార్టీలవారి వివాదములను బ్రిటిషువారు మధ్యవర్తులుగా వుండి సమర్థిస్తున్నారనే అభిప్రాయం యికర దేశాలవారికి కలిగి బ్రిటిషు నాయకులు మాట్లాడుతూవున్నారు. ప్రపంచమంతా కూరిపోయింది. ప్రపంచంలోను ఇండియాలోనుకూడా యిటుపైని యింకా చాలా మార్పులు కలుగుతాయి-అనే విషయమును బ్రిటిషువారు గ్రహించినట్లు కనబడదు. బ్రిటిషు యుద్ధమంత్రివర్గంవారా మోదించేవరకు లేక అనుమతినిచ్చేవరకు కాలం కనిపెట్టుకొనివుండరు. బ్రిటను దొరతనంవారి నిజాభిప్రాయమును క్రిప్సుగారు స్పష్టంగా తెలియజేశారు. గనుక కాంగ్రెసువారి నిజాభిప్రాయమునుకూడా అందరూ స్పష్టంగా తెలుసుకోవలెను.

కలకత్తా వర్తకసంఘపు విందు

కలకత్తా, ఏప్రిలు 25:—

జవహరులాలుగారు ఆస్సామునుంచి యీవాళ మధ్యాహ్నం కలకత్తావచ్చారు. డాక్టరు బి. సి. రాయిగారి గృహంలో రాయిగారికి అతిథిగా వున్నారు. నెహ్రూగారు మౌలానా అజదుగారి గృహమునకు వెళ్లి వారితో మాట్లాడారు. ఆటుతరువాత కలకత్తాలో భారత వాణిజ్యసంఘంవారు నెహ్రూగారి గౌరవార్థము తమ భవనంలో విందుచేశారు. ఆసాములో క్రిప్రవాసుల శిబిరాలలో సౌకర్యాలనుగురించి ఆసభలో నెహ్రూగారు చెప్పారు. ఇండియాలో వాణిజ్యవ్యాపారములకున్నూ పరిశ్రమలకున్నూ సంబంధించిన అనేక విషయములనుగురించి నెహ్రూగారు సంఘంవారితో చర్చించారు.

నెహ్రూ, అజదుగార్లు అలహాబాదు ప్రయాణం

నేడురాత్రి ఢిల్లీమెయిలులో నెహ్రూగారున్నూ మౌలానా అజదుగారున్నూ అలహాబాదు వెళ్లారు.

ఎన్. వి. గడ్గిలుగారి విడుదల

పూనా, ఏప్రిలు 25:—

మహారాష్ట్ర రాష్ట్రీయ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు ఎన్. వి. గడ్గిలుగారిని 26-2-42 వ తేదీని అరెస్టుచేశారు. గడ్గిలుగారి నప్పటినుంచి ఎరవాడజయిలులో వుంచారు. పూనా జిల్లామెజస్ట్రేటు ఉత్తరువుప్రకారం నేడు సాయంకాలమున గడ్గిలుగారిని వదిలేశారు. (అ. ప్రె.)

మద్రాసు తీర్మానము— నాయకుల ఖండన

నెహ్రూ ఆశ్చర్యం: రాజేంద్రబాబు విమర్శ: టాండన్ ఖండన

లీగువర్గాలలో సంతసం:

హిందూమహాసభవర్గాలవారి ఆగ్రహం

గాంధీజీతో, సేవాగ్రాంలో రాజగోపాలాచారి, పటేల్ సంప్రదింపులు

నేను హర్షింపజాలను

—నెహ్రూ

కలకత్తా, ఏప్రిల్ 25:—

పండిత జవహరలాల్ నెహ్రూ మద్రాసు శాసనసభ కాంగ్రెసు పక్షమువారు గావించిన తీర్మానమును విమర్శించుచు అందలి విషయమునకే గాక, శ్రీ సి. రాజగోపాలాచారిగారే దీనికి కారకుడు, ప్రతిపాదకుడు అవటం తమకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఎప్పుడుగాని ఇట్టి చర్య అనవసరమైనదే అనును. అందులో కాంగ్రెసు కార్యసంఘం, అఖిలభారత కాంగ్రెసు సంఘమువారు సమావేశం అయ్యేముందర ఇట్టిచర్య చాలా సాహసమేనని చెప్పాలి. పత్రికలలో ముందు సహచరులను విమర్శించటం మర్యాదకాదు. కాబట్టి ఇంతకంటె ఇప్పుడు నేనేమీ ఎక్కువ చెప్పదలచుకో లేదు. అయితే ఒక్కమాట చెప్పక తప్పదు. మద్రాసు శాసనసభ కాంగ్రెసు పక్షంవారు గావించిన తీర్మానాలను నే నెంతమాత్రం హర్షించను. నేను పూర్తిగా వాటికి వ్యతిరేకిస్తాను.

బాబురాజేంద్ర ప్రసాదుగారు

పార్లమెంటరీ బోర్డు సభ్యుడైన డా॥ రాజేంద్రప్రసాదుగారు ఈ క్రింది అభిప్రాయాన్ని వెల్లడించారు:—

మద్రాసు శాసనసభలోని 86 మంది సభ్యులఅభిప్రాయాన్ని మద్రాసు శాసనసభ కాంగ్రెసు పక్షానికంతకూ, రాష్ట్రంలోని కాంగ్రెసువాదులందరి తలలకు చుట్టటం కంటె తప్పపని ఇంకొకటిలేదు. కాంగ్రెసు వైఖరిని విమర్శిస్తూచేసిన ఈ తీర్మానం అ. భా. కాం. సంఘసమావేశంముందర కోరి చెయ్యటం బుద్ధి పెడతలబట్టినదనను గాని ఇప్పుడు చెయ్యరానిపని అనిమటుకు అంటాను. తీర్మానం యొక్క మంచి చెడ్డలు ఈ సందర్భంలో వర్కింగ్ కమిటీ సభ్యుడనై యుండి నేను వివరించటం యుక్తంకాదు. కాంగ్రెసు కార్యసంఘం, అఖిలభారత కాంగ్రెసు కార్యసంఘం తమ విధానాన్ని పద్ధతినీ ఈయన మూలంగానైనా స్పష్టంగా నిస్సందేహంగా వ్యక్తీకరించటం యుక్తం. యుద్ధారంభంనుంచి కాంగ్రెసు అవలంబించినవైఖరి, పద్ధతి పూర్తిగా మారిపోతే తప్ప మద్రాసు శాసనసభల కాంగ్రెసుపక్షంవారు గావించిన తీర్మానం ఆమోదించటం అసంభవం. అటుల కాంగ్రెసు తన పద్ధతి మార్చుకొనదగినంత కారణం గూడా నాకు కనిపించటంలేదు.

'ఈ మందుతో రోగం ముదురుతుంది'

పురుషోత్తమదాసు టాండనుగారి ప్రకటన

బాబూ పురుషోత్తమదాస్ టాండన్ (సం. రా. అసెంబ్లీ స్పీకరు) గారు ఇల్లా చెప్పారు. "నేను ఈతీర్మానాన్ని ఎంతమాత్రం అంగీకరించలేను.' ఇది చాలా కష్టకారణమే గాన ఆసహాయకారిగూడా అవుతుంది. కాంగ్రెసు కార్యసంఘంవారు ఢిల్లీలో గావించిన తీర్మానమే అత్యంతమూ యుక్తమైనదని నాతలపు. అది సరియైనదాని చూపింది. ముస్లింలీగు కోర్కె ప్రకారం దేశాన్ని ఖండ ఖండాలుగ చెయ్యటం ఆదరణయోగ్యమూ కాదు. ఇదే దో చాలా గొప్పమందు దేశామని అనుకోవచ్చుగాని ఈ మందు పైకి గొప్పగ కనిపించినా, ఇందువల్ల ఉన్నరోగం ముదురుతుంది.

ఇష్టంలేకపోతే ఏ ప్రాంత వారినిగాని విశాల భారతరాజ్యాంగమునందు బలవంతంగ ఉండితీరుమనికోరటం సబబు కాకపోవచ్చు. దీనికి నాకాంతహద్దుఉంది. చిరకాలంనుంచూ ఉండిన ఈ ప్రత్యేకపరిపాలనలను విభిజనలను ప్రోత్సహించరాదు. ప్రస్తుత ప్రపంచపరిస్థితులలో విశాల రాజ్యభాగాల సమూళ్యశ్రేయస్కరం. బ్రిటిషువారవలంబించుచున్న వైఖరివల్ల కొమ్మెక్కి కూర్చున్న లీగు విపరీత ప్రచారానికి దాసులై పోవటం దూరదృష్టిలేమి వల్లనేగాక ముందు తరతరాలవారికి ద్రోహంచేసినట్లౌతుంది. దేశభాగ్యవిధాతలైనవారు స్థిరసంకల్పులగాను, కొన్ని సూత్రాలకు కట్టుబడి ఉండటమూ చాలా అవసరం."

జి. వి. దేశముఖుగారి ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 25.—

భారతఅసెంబ్లీ సభ్యుడు డాక్టరు జి. వి. దేశముఖుగారిలాగు పత్రికప్రకటన చేశారు.

"జపానువారిసేనలు ఇండియాలో ప్రవేశిస్తాయన్న హడలువల్ల మదరాసు కాంగ్రెసు పార్టీవారు ఆలోచనశక్తిని కోల్పోయి యిటువంటి తీర్మానాలను చేసినట్లు కనబడుతుంది.

"ఇప్పుడు దేశరక్షణము ముఖ్యతమము కాంగ్రెసువారు పాకిస్తానుకు బద్ధుకాని రాష్ట్రాలలో మంత్రిపదవులను మళ్లీ స్వీకరించనెయెడల దేశానికి తగిన రక్షణకలుగుతుంది." అనేదియూ తీర్మానాలలోని ముఖ్యవిషయము.

పాకిస్తానును ముస్లింలీగువారే తీసుకోవాలి లేదా దొరతనంవారు దానిని ముస్లింలీగువారికియ్యాలి. దీనివిషయంలో గత రెండేళ్లలోను దేశంలో పనియేమీ జరగలేదు. ఇతర మతాలవారున్నూ సంఘాలవారున్నూ దీని కెంతమాత్రము అంగీకరించరు. కాంగ్రెసువారిప్పుడు గానిమరెప్పుడయినాగాని ఇండియాను విభజించడాన్ని కెంతమాత్రము అంగీకరింపరు. ముందెన్నడో దేశంలో స్వరాజ్యం ఏర్పడుతుందన్న ఆడియాసతో మన మిప్పుడు దేశంలో మరికక ధనకాంక్షగల వర్గమును యేర్పరచినవారు మవుతున్నాము. ప్రజలందరు అధికమైన వుత్సాహముతో దేశముకొరకు త్యాగమును చెయ్యటకు తగిన విధానమును మన మిప్పుడు సిద్ధపరచవలెను. ఇందునిమిత్తం మన మితరపార్టీల చెదరింపులకు లొంగగూడదు. వారికి మనము కానుకలను సమర్పించగూడదు.

ఇప్పుడు దేశరక్షణము ముఖ్యతమమైనసమస్యగా వుంది. శాసనసభలలో తీర్మానాలను బిల్లులు నామోదించుటవల్ల దేశరక్షణ యేర్పడదు. విపరీతమయిన తెలివితేటలతో మాట్లాడడంవల్ల విజయం కలగదు. అనేకశతాబ్దాల నుంచి మనదేశీయులు పౌరుషమును, బలమునుకూడా పూర్తిగా కోల్పోయినారు.

ఆయుధశాసనమును రద్దుచేయవలెను

దొరతనమువారు వెంటనే ఆయుధశాసనమును రద్దుచేయవలెను. ప్రజలనేను హోంగార్డు దళమును యేర్పరచవలెను. విశ్వవిద్యాలయ కేంద్రాలలో సైనికాధికారులను తయారుజేసే కళాశాలల నేర్పరచవలెను. నవీన యుద్ధపరికరములు ఇండియాలో తయారుచేయించవలెను. లేదా విదేశాలనుంచి తెప్పించవలెను వీటిని యిండియాలో అన్ని చోటులకు సమకూర్చవలెను. ఈ యేర్పాటులు నన్నిటిని చేయడానికింక వ్యవధివుంది.

మదరాసు తీర్మానాలవల్ల పని జరగదు. చిన్నపిల్లలు దురాగతంవల్ల చెప్పేధోరణిలో యిది చేయబడెను. ఈ తీర్మానాలను ప్రజలంగాని కాంగ్రెసువారుగాని అంగీకరించరు. కాంగ్రెసువారు దేశరక్షణను గురించే యిప్పుడు ముఖ్యంగా ఆలోచిస్తున్నారు.

'వినాశకరం'

పాట్నా, ఏప్రిలు 25 —

కుమార్ గంగానంద సింహగారిట్లా చెప్పారు:—"రాజగోపాలాచారిగారు, ఆయన సహచరులు తెచ్చిన ఈ నాశకర ప్రతిపాదనలన భారతైక్యాన్ని భగ్నమొనర్చే ఎట్టి యత్నాన్నిగాని భారత ప్రజలు ఆదిత్యంతము తుచ ముట్టించి తీరుతారు."

బొంబాయి శాసనసభ్యుల ఖండన

బొంబాయి, ఏప్రిల్ 25.—

కాంగ్రెసు పార్టీ లీడరు శ్రీ బి. జి. ఖేర్ అధ్యక్షతను ప్రస్తుత రాజకీయపరిస్థితులను చర్చించటానికి ఇవాళ బొంబాయి శాసనసభ కాంగ్రెసుపక్షసభ్యులు సమావేశమయ్యారు కాలవ్యవధి లేకపోయినందువల్ల, ఇది సరిగా వ్యవధిలో నోటీసునిచ్చి ఏర్పాటుచేయకపోయినా పార్టీ సమావేశక్రిందనే దీన్ని చెప్పవచ్చు. ఎట్టి తీర్మానాన్ని సభవారు ఆమోదించలేదు. క్రిప్సు ప్రతిపాదనలను ఖండిరాకరిస్తూ కాంగ్రెసు కార్యసంఘంవారు గావించిన తీర్మానాన్ని సభ్యులు అందరు ఆమోదించారనవచ్చు.

మద్రాసు శాసనసభ కాంగ్రెసు పక్షంవారు గావించిన తీర్మానం దేశశ్రేయానికి ఎంతమాత్రం తోడ్పడదనీ, ఈ తీర్మానం చేసియుండతగినది గాదనీ వారి అభిప్రాయంగా ఉంది.

హిందువులు సుంతైనా హర్షించరు

లక్నో, ఏప్రిల్ 25:—

అ. భా. హిందూమహాసభ కార్యదర్శి రాజా మహేశ్వర్ దయాళ్‌గారి క్రింది ప్రకటనను చేస్తున్నారు. "కాంగ్రెసు పాకిస్తాన్ సూత్రాన్ని ఆమోదించటానికి ముందర నే నొక మాట చెబుతాను హిందుమహాసభవారుగాని, హిందూదేశములోని హైందవులుగాని ఈ పిచ్చి స్కీమును ఎంతమాత్రం సహించరు సాగనివ్వరు. ఈ విషయమై ఒక ఎన్నికలోగాని ప్రజానిర్ణయాన్నిగాని తెల్పుకుంటే హిందుమహాసభ నెగ్గుతుందో, కాంగ్రెసు నెగ్గుతుందో చూసుకుందాం. హిందుమహాసభ ఎన్నికప్రతిబంధకాలు వచ్చినా, ఎంత త్యాగానికైనా సిద్ధమై పాకిస్తాన్‌ను ఎదిరిస్తీరుతుంది. భారతమాతను ముక్కచెక్కలు గచేసే ఏ ప్రయత్నమైనా హిందుమహాసభ అడ్డుతుంది. ఉద్యోగాలు వదలిపెట్టడం అవరాధమని కాంగ్రెసువారు గుర్తించారు. ఏకారణంవల్లనయితే వాళ్లు బయటకువచ్చారో ఆ అడ్డు తీరకుండానే మళ్లీ అందులోవెళ్లి కూలబడదామని వారు ఉబలాటపడుతున్నారు. వాళ్లు పదవులకై క్రమజెందియున్నారు. వాళ్ళ స్వాతంత్ర్యంరాసేలేదు. కాంగ్రెసు ఎక్కడ ప్రారంభమైందో ఇంకా అక్కడే ఉంది. రాజాజీ అతనిమురాయొక్క దుర్బుద్ధి

(2 వ పేజీ చూడుడు)

మహాత్ముడు నాయకత్వం వహించవలెను

అలహాబాదు సమావేశానికి తీర్మానం

వాలంటీరు శిబిరాల ప్రారంభం

అలహాబాదు, ఏప్రిలు 25:—

నేడు సాయంకాలం అలహాబాదులో కాంగ్రెసు వాలంటీరుల శిబిరమును తెరిచారు. స్త్రీలు పురుషులు మొత్తం 300 మంది అక్కడ సమావేశమైనారు. శ్రీమతి సుచేతా కృపాలనీగారు జాతీయ పతాకమును లేవనెత్తారు.

తీర్మానాలు

భారతకాంగ్రెసు సంఘసభలో తాము తీర్మానాలను వుపపాదిస్తామని చాలామంది పత్రికలు వ్రాశారు. "ఇండియాకు భూదానపద్ధతి పనికిరాదనియు గాంధిమహాత్ముడు మళ్లీ నాయకత్వమును వహించవలెననియు అహింసా విధానం ప్రకారం దేశరక్షణకు యేర్పాటులను చెయ్యవలెననియు ఈ నెల 2-వ తేదీని భారతకాంగ్రెసు కార్యసంఘంవారు చేసిన తీర్మానమును ఆఖరున మౌలానా అజద్ గారు క్రిప్సుగారికి వ్రాసిన లేఖను స్థిరపరచవలెననియు తీర్మానములపరిపాదింప నోటీసులు అ॥ భా॥ కాం॥ సంఘ కార్యాలయమునకు వచ్చియున్నది.

బర్మా రక్షణార్థుల అవస్థలు

త్రోవలో తెల్ల-నల్ల జాతుల విచక్షణ

జవహరిలాలు నెహ్రూగారి ఖండన

బర్మాలో సివిలుపరిపాలన శిథిలమైన విధము

కలకత్తా, ఏప్రిల్ 25.—

పండిత జవహరిలాలు నెహ్రూగారు, తాము మీటింగుల ఆస్సామునందు పర్యటన మొనర్చినపుడు గాంచిన విషయముల గురించి, ఇట్లు దెలుపుచున్నారు:—

నేను నాల్గురోజులు, రాత్రి బగళ్లు, బ్రహ్మపుత్రానదీలోయప్రాంతముల యందు సంచారమొనర్చి అస్సాము రాష్ట్రమునందు ఉత్తర ప్రాంతమునను, దక్షిణ ప్రాంతమునను గూడ పెక్కు ప్రదేశములకుజని దర్శించితిని. అన్నిప్రాంతములను సావకాశముగ జూచుట కీ స్వల్పకాలముజాలదు. అయినను ఈ 84 గంటలలోను 800 మైళ్లు తిరిగితిని. గౌహతీ, నోగాన్, గోలాఘాట్, దిబ్రూగర్, జోర్హాట్, దిబ్రుగర్, లేజ్వారు, బోకో మొదలగు అనేక ప్రదేశములకు వెళ్లితిని. అవిగాక ఇంకను చాల ప్రదేశములయందు కొంతకాలము నిలచి మాచితిని. పార్వతీపూర్ నందును, పాండుయందును, బర్మానుండి మరలి వచ్చుచున్న రక్షణార్థుల కేర్పరుపబడిన శిబిరములనుగూడ దర్శించితిని.

పర్యటనోద్దేశము

నే నీ పర్యటనమును రెండు వుద్దేశములతో ప్రారంభించితిని. అందొకటి ముందు కర్తవ్యమును గురించి, అస్సాములోని కాంగ్రెసు వాదులతో సంప్రదించుట; అస్సాము ప్రజలతో నాకు గల పరిచయమును, పునశ్చరణ గావించుకొనుట, ఆరాష్ట్రమునందలి పరిస్థితుల తెలిసికొనుట. రెండవది, బర్మానుండి మరలివచ్చుచున్న రక్షణార్థులను కలుసుకొని వారి కష్టసుఖములను తెలిసికొనుట; వారికి వీలు దొరసగబడు సౌకర్యములను పరిశోధించి, కొత్తగ వారి కిట్టిసౌకర్యముల నొసగవచ్చునో ఆలోచించుట.

అస్సాము 'రాణి'

అత్యంత రమణీయమగు నీ అస్సాము సీమయందు సంచార మొనర్చునపుడు, "రాణీ" యని అస్సాము ప్రజలచే భక్తిగౌరవ పురస్సరముగ సంస్మరింపబడుచున్న వీరనారీమణి యగు "గిడ్డెల్లో" నాహృదయమునం దనుక్షణమును స్మరణకు వచ్చుచుండెను. ఆమె నేటికి పన్నెండువత్సరములుగా నింకను కారాగార నిర్బంధావాసమునందే యున్నది. ఇంకను ఆ కారాగార శృంఖలములయందే ఆమె తన బాల్యావస్థను అధిగమించి, సంపూర్ణమగు స్త్రీత్వమునందు, నిరాడంబరజీవులు అగు తన ప్రజల స్వాతంత్ర్యదీక్షకు చిహ్నమై వెలయుచున్నది.

అస్సాము ప్రజల ప్రశంస

నేటి భయంకర పరిస్థితులయందుగూడ, అస్సాము ప్రజాసామాన్యము గన్పరుచుచున్న ధైర్యస్థయిర్యములు, ఉత్సాహము, నా కెంతయు ఆశ్చర్యము గల్గించెను. బోకో వద్ద అస్సాముప్రజ లేర్పరచిన శాంతిసేనగొప్ప ప్రదర్శనమును గావించెను. దానిని నే నెన్నడును మరువజాలను. కాంగ్రెసువారు నిర్ణయించిన "స్వయం సమృద్ధత్వ" విధానము, ఆత్మరక్షణ కార్యక్రమము కొంత జయప్రదముగ సాగుచుండెను.

బర్మానుండి తిరిగి వచ్చుచున్న అనేకవందల రక్షణార్థులను నేను కలసికొంటిని. వారిలో కొందరు మణిపూరుమీదుగా రోడ్డుమార్గమున వచ్చిరి. మరికొందరు విమానముమీదవచ్చిరి. వీరికొరకు నేర్పరచబడిన ఏర్పాటులనుగూడ కొంత వరకుమాచితిని. కాని లేని వివరముగ వానిని పరిశీలించుటకు నాకు తగినంత యవకాశము లేకపోయెను. అంతియేగాక, రక్షణార్థుల శిబిరములన్నిటివద్దనుగూడ, అంతయు చాల బాగుగ నున్నట్లు గన్పరుచుటకు, ప్రత్యేకమగు ప్రయత్నము లొనర్పబడినటుల నాకు గనుపించెను. అయినను, కొంతవరకు నేను నిజపరిస్థితులన్నుకనుగొనగల్గితిని విషయము లన్నిటిని గురించియు వివరముగ ప్రసంగించుట నా యుద్దేశముగాదు. అన్నివిషయములను పూర్తిగ దెలిసికొనినప్పుడుగాని అటుల చేయుటకు వీలులేదు. అంతియగాక, గౌ. ఎం.ఎస్. అణేగారితో కలసి, ఇటీవలనే, ఇంఫాల్ వరకునుగూడ జని, దర్శించివచ్చిన పండిత హృదయనాథ కుంజ్రూగారు, విషయముల నన్నిటిని వివరముగ పరిశీలించి కుంజ్రూగారు తమ అభిప్రాయములను అచిరకాలములోనే వెల్లడింపనున్నారు. ప్రత్యేకము, అనుమతిపత్రము లున్నవారు దప్ప, ఇంఫాల్‌వరకు వెళ్లుటకు వీలులేదు. నావద్ద అట్టి అనుమతిపత్రములేదు. అందుచే నేనచటకు జనుటకు వీలులేకపోయెను.

వర్గ విచక్షణ

నేను కలసుకొనిన రక్షణార్థులయందు ముఖ్యముగ రెండు లక్షణములు నాకు గనుపించెను. ఎట్టకేలకు కొన్నివేలలుగా తాము నివసించుచున్న ఆ భూభాగపు నరకము (బర్మా) నుండి తప్పించుకొనివచ్చి బయటపడితిమిగదా యని వారిదరును దీర్ఘ నిశ్వాసముల వదలుచుండిరి. మా స్థమునందు, అందు ముఖ్యముగ, బర్మారాష్ట్రమునందున్న ప్రాంతములయందు, శ్వేతజాతీయులకును, భారతీయులకును గన్పరుపబడుచున్న విచక్షణ, వారికందరికునుగూడ, చాలగోపాగ్రహముల గల్గించుచున్నది. వీరిలో అత్యధికభాగము, తమకు గల సర్వస్వమును గోల్పోయి రిక్తచిన్నచిన్న ప్రభుత్వోద్యోగులనుండి వీరనుభవించిన హింసలును, అవమానములును ఇంతింతగాదు.

భారతదేశ ఐక్యతకు చిహ్నము

కాని వీరందరునుగూడ భారతదేశ సరిహద్దుల ప్రవేశించినతోడనే "ఇక బ్రతికితిమిరా"యనిఅనుభవించుచున్న ఉత్సాహమునకు అంతులేదు. వీరిలో కొందరు బెంగాలువారు మరికొందరు, ఒరిస్సా, మదరాసు, బొంబాయి, బీహారు, గుజరాత్ సంయుక్తప్రగణాలు, రాజపుటానా, పంజాబు, బెలూచిస్థాన ప్రాంతములవారు. వీరందరునుగూడ, ఇండియా సరిహద్దును చేరుటతో, తమమాతృదేశమును చేరితిమను ఆనందమునే అనుభవించుచుండిరి. భారతదేశపు ఐక్యతకు ఇది ప్రబలమగు చిహ్నము.

సివిలు పరిపాలన శిథిలమైపోవుట

యుద్ధసమయములయందు తమకుప్రత్యేక సౌకర్యములు గావింపవలెనని యెవరును గోరరు. కాని పరిపాలనను సాగించుచున్న ప్రభుత్వము, కనీసమవసరమగు రక్షణలనైనా తమ కొసగవలెనని ప్రజలం కోరుచు ముఖ్యముగ ఇట్టి క్లిష్టసమయములలో, అన్యాయమగు విచక్షణల గావింపకుండ అందరను, సమానముగ నాదరించవలెనని ఆశించెదరు. బర్మాయందు సంభవించిన సంఘటనలలో కెల్ల ఎక్కువ ఆశ్చర్యకరమైనది- సాధారణ సివిలు ప్రభుత్వ పరిపాలనాశ్రయము శిథిలమై పోవుట. రంగూనునుండి యదక్షిణ బర్మానుండి యు, ప్రజలను ఖాళీచేయించుటయం దవలంబింపబడిన పద్ధతులు కడు అసహ్యముగ నున్నవి. కొన్ని ప్రదేశములలో స్థానికాధికారులు పనిచేయుచున్నను, సరిగ వ్యవహరించుట కెట్టిప్రయత్నములను గావింపలేదు. ఆప్రాంతములలో చిక్కుపడిన భారతీయులకు — తమకు తాము దప్ప — ఇతరులలో మిత్రులాక్కరును గనుపించలేదు. స్థానికాధికారులుగాని, బర్మా ప్రజలుగాని, భారతీయులయెడలనెట్టి స్నేహభావమును గన్పరుపలేదు. అధికారుల ఏర్పాటులు సరిగ లేకపోవుటచే ప్రతివారును నష్టపడిరి. కాని అందరకంటెను భారతీయు లత్యధికముగ నష్టపడిరి. ఈ యల్లకల్లోల స్థితినుండి ఏదో యొక పద్ధతి ఏర్పడుటకు మూడు నాలుగు నెలల కాలము పట్టుట ఆశ్చర్యకరము.

బర్మాలో ఏర్పాటులలోని లోపములు

రక్షణార్థులప్రయాణ సౌకర్యములు గావింపవలెనని యేర్పాటులలో 'ఇటీవల కొంత బాగుపడినట్లు దెలియుచున్నది. అందు 'ముఖ్యముగ, ఇండియందలి ఏర్పాటులు బాగుపడినవి. అయినను, ఇంకను, చాలలోపములు గలవు బర్మా వైపునుండి వచ్చిన రక్షణార్థులు ఇంకను చాల ఆధ్వాన్నముగనే యున్నవి. ఈత్రోవలో ముఖ్యమైనది

(4 వ పేజీ చూడుడు)

ఆంధ్రరాష్ట్ర సమస్య

స్వాతంత్ర్యం పొందిన గాని పరిష్కారం కాదు

కడపజిల్లా రాయలసీమసభలో అధ్యక్షుని ప్రసంగం

రాయలసీమలో జాతీయసంస్థలను స్థాపింపవలెనను హితవు

ప్రొద్దుటూరు, ఏప్రిలు 25:—

నేటిదినం ఇచ్చట కడపజిల్లా రాయలసీమ మహాసభ సమావేశమైనది. దాదాపు 800మంది ప్రతినిధులు పెక్కుమంది ప్రేక్షకులు సభకు వచ్చిరి.

చిన్నదంప్లూరు వాస్తవ్యులు శ్రీ ఎద్దులనర్సి రెడ్డిగారు మహాసభకు అధ్యక్షత వహించిరి. సభ్యసంఘమువారు అధ్యక్షుని గొప్పఊరేగింపుతో సభాస్థలమునకు తీసికొనివచ్చిరి.

అధ్యక్షుని ప్రసంగం

శ్రీ ఎద్దుల నర్సిరెడ్డిగారు మహాసభకు అధ్యక్షతవహించి యొసగిన ఉపన్యాసము నందలి ముఖ్యభాగము లీదిగువ ప్రకటింపబడినవి:—

ఆంగ్లభాషా వాసన యేమాత్రమును లేని సామాన్య కర్షకుని నన్నధ్యక్షునిగా మీ రెన్నుకొంటిరి. ఇందుచే మీ యభిప్రాయము దేశసౌభాగ్యము సామాన్యగ్రామీణుల యభివృద్ధిపై నాధారపడి యున్నదనియు, రాజ్యాంగములలో రయితులు జోక్యము పుచ్చుకొని దేశశ్రేయస్సునకు కృషి చేయవలయుననియు నాకు దోచుచున్నది. ఇది యవసరమైన మార్పు.

ప్రత్యేకరాష్ట్రమునకు ఆందోళన

పాతిక శతాబ్దములపైనుండి ఆంధ్రదేశ నాయకులు కొందఱు ప్రత్యేకాంధ్ర రాష్ట్రమునకై యాందోళన చేయుచున్నారు. కాని వారి ప్రయత్నములు ఫలింపలేదు. కారణ మేమనగా! మన రాయలసీమ తోడ్పాటు లేకపోవుటయేకాక యిది ప్రజా సమస్యకాలేదు.

ప్రత్యేక రాష్ట్రవాదులు చెప్పుచున్న లాభము లేపాటివో విచారించుదము.

ప్రజల భాషలో ప్రభుత్వ కార్యకలాపం సాగించుట

ప్రజలభాషలో ప్రభుత్వము జరుగుట ప్రజా ప్రభుత్వ నిర్వహణమునకు ముఖ్యలక్షణమగుట ఈ యాశయమునకై భాషలను బట్టి రాష్ట్రములు నిర్మింపబడవలయును. ఇయ్యది సహజాశయము. ప్రజల భాషలో ప్రభుత్వము జరిగినచో ప్రజలకును, ప్రభుత్వమునకును సన్నిహితత్వ మేర్పడును. ప్రభుత్వము సౌష్ఠవముగ నుండును. నిజమైన ప్రజాప్రభుత్వ మనిపించుకొనును. కాని యిప్పటి స్థితిలో ఈ యాశయము నెరవేరునా? ప్రత్యేక రాష్ట్రములుగ నేర్పడిన సింధు, ఒరిస్సా రాష్ట్రములలోను, యేకభాషగల బంగాళా, పంజాబు రాష్ట్రములలోను కూడ ఆంగ్లభాషా ప్రాధాన్యము తప్పినదికాదు. అందువలన ప్రభుత్వములో ప్రజలకు జోక్యములేదు. ఈ స్థితి సంపూర్ణ స్వాతంత్ర్యము లభించినగాని మనకు తొలగిపోదు. అంతవఱకు ప్రత్యేక రాష్ట్రవాదుల యీ యాశయము మృగతృష్ణ వంటిది.

ఇది యావద్భారత సమస్య

ఇదియునుగాక ఒక రాష్ట్రమును వేఱుపరచినచో నింకొక రాష్ట్రమునుగూడ వేరు చేయవలసివచ్చును. మద్రాసు రాజధానిని విభజించినచో కర్ణాటక ప్రదేశమును బొంబాయి రాజధానిలో గలుపవలసివచ్చును. ఒక ప్రాంతమువారు ప్రత్యేకరాష్ట్రముగ నేర్పడి తక్కినవారిని బహుభాషా రాష్ట్రములో ద్రోయవలసివచ్చును. ఇవ్విధమున ప్రజాశ్రేయస్సుకొఱకు భారతదేశము నంతయు భాషలబట్టి విభజింపవచ్చును. ఈసమస్య యావద్భారత సమస్యయగును. దీనిని పరిష్కరించుటకును, మన భారతదేశము స్వాతంత్ర్యము పొందిన పిమ్మటనే యనుకూలమగును. కాబట్టి రాష్ట్ర సమస్యకంటె భారతదేశ స్వాతంత్ర్య సంపాదనమే మనకు ప్రప్రథమముగ నేర్పడుచున్నది.

బద్ధకము

మనకు బద్ధకము మొదటినుండియు సైజసుగుణమయినది. యిప్పుడిప్పుడు కొందరు కనులవిప్పి చూచుచున్నారు. కొన్నిసంస్థల నెలకొల్పుచున్నారు. కాని పంతృప్తికరముగ పనులు సాగుటలేదు. సాంఘికశక్తి విజృంభింపలేదు. మేధావులు మెండుగనున్నారు. కాని కలసిపనిచేయుట తక్కువ. చేయువారికి చేయూతనిచ్చువా రరుదు. మన మండలములలో నెందరో ధనికులును లేకపోలేదు. వారి ధనము దేశసౌభాగ్యము కొరకు వినియోగింపబడవలయును. బందరులోని జాతీయకళాశాలవంటిది కాని గుంటూరులోని కారదానికేతనము వంటిది కాని, వినయాశ్రమము వంటిది కాని మన ప్రాంతమున సంస్థలేల మనవారు నెలకొల్పరాదు? అట్టి త్యాగశీలురు బయలుదేర వలయును. తుదకు చెప్పుకొనదగినపత్రికయేనియు లేదు. బయటివారికి విరివిగ విరాళము లిచ్చువారున్నారు గాని సౌష్ఠవమైన ఒక వారపత్రికైన మనవారు స్థాపింపజాలకున్నారు. ఉన్న ఏయొకటి రెండో తెనాలి రామలింగని పిల్లులవలె నున్నవి. ఈ లోపమువేత మనమే కార్యమును దలపెట్టజాలకున్నాము. ప్రతికాందోళనము లేక ప్రజలకు నిర్మాణశక్తి యలవడనేరదు. ప్రజాసౌకర్యములు కలుగజాలవు. నోరుగలవానిదే యూరు" అను సామెత మన మెఱిగినదేకదా! ఇప్పటికైన నుదారస్వభావులై ఇట్టి సంస్థల నిర్మింపబూనుదురని రాయలసీమ ప్రజలకు విన్నవించుచున్నాను.

ప్రస్తుత కర్తవ్యము

మనము మన దేశ స్వాతంత్ర్యమును సంపాదింప వలయునే కాని, ఏ జపానువాళ్లో చెప్పెడి దుష్ప్రచారమును నమ్మి యూరకుండరాదు. వారి దండయాత్రను మనము సమస్తవిధముల నెదిరింపవలయును. మన దేశమున దుండగీండ్రవలని బాధలనుండి మత కలహములనుండి మన దేశమును గాపాడుకొనవలయును. ప్రతిగ్రామము ఒక్కరాజ్యముగా నేర్పడి స్వయంపోషణము, స్వరక్షణము చేసికొనవలయును. ప్రభుత్వమువారి నిబంధనలపైనను న్యాయస్థానముల పైనను నమ్ముకొనరాదు. వేరు ప్రాంతముపై నాధారపడక ఏ గ్రామమువారు వారి యవసర పదార్థముల నుత్పత్తి చేసికొనవలయును. యింకను మనం విదేశవస్తువుల కమ్ము పంటలుగాక ఆహారపు పంటలను విరివిగ బండించవలయును. మన గ్రామములో నేయన్యాయము జరుగకుండునటుల గ్రామజనులు శ్రద్ధగైకొనవలయును. ఇందు కాంగ్లవిద్యతో పనిలేదు. న్యాయశాస్త్రముతో బనిలేదు. మన న్యాయదీక్ష, సుహృద్భావములే చాలును. శత్రువులను సహోయనిరాకరణాయుధముతో నెదుర్కొనవలయును. జాతి మత భేదముల బాటించి యొకరి నొకరు బాధింపక, సర్వులకు సామ్రగ్రి లందుబాటులోనుండు వసతులు కల్పించుకొనవలయును. ఇట్టి నిర్మాణముపైననే మన దేశ విముక్తి యాధారపడియున్నది. మనకట్టి నైతిక శక్తిని భగవంతుడు ప్రసాదించునుగాక! మన దేశము స్వాతంత్ర్యము సంపాదించి సంపద్వంతమై వెలయుగాక! శాంతి నెలకొనుగాక!

కీ॥ శే॥ బులుసు వీరభద్రమ్మగారు

స్పీకరు సాంబమూర్తిగారికి భార్యావియోగం

మద్రాసు, ఏప్రిలు 25:—

మద్రాసు అసెంబ్లీ స్పీకరు శ్రీ బులుసు సాంబమూర్తిగారి భార్య శ్రీమతి వీరభద్రమ్మగారు, నిన్నరాత్రి బెజవాడలో కాలధర్మ మొందిరి. శ్రీమతి వీరభద్రమ్మగారికి కొంతకాలం నుండి ఆరోగ్యం చెడి జ్వరం తగులుచుండుట చే సాంబమూర్తిగారు కాపురమును బెజవాడకు మార్చిరి. 23 వ తేదిన మద్రాసులో జరిగిన శాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశమునకు శ్రీ సాంబమూర్తిగారు వచ్చియుండిరి. ఆ నాడురాత్రి తనభార్యకు జబ్బు అధికమైనదని ట్రంకు టెలిఫోనులో వార్త వచ్చుటచే 24 వ తేది ఉదయం ఎక్స్‌ప్రెస్‌లో సాంబమూర్తిగారు బెజవాడకు వెళ్లిరి. సాంబమూర్తిగారు ఇలుచేరిన పిమ్మటనే మరణము సంభవించినది.

శ్రీమతి వీరభద్రమ్మగారికి ఒకకుమార్తె మనుమడు మనుమరాలు యున్నారు. బెజవాడలోని ప్రముఖులు పెక్కురు సాంబమూర్తిగారి యింటికి వచ్చి పరామర్శచేసిరి.

చెన్నపురి ఆంధ్రమహాసభ మూయబడుట

మద్రాసు, ఏప్రిలు 26:—

చెన్నపురి ఆంధ్రమహాసభ స్త్రీలశాఖ కార్యకర్తలులో ముఖ్యురాలుగనుండి తన్నాళ్ళాభివృద్ధికై గొప్ప సేవచేసినట్టి శ్రీమతి బులుసు వీరభద్రమ్మగారి మరణమునకై సంతాపసూచకముగ నిన్నసాయంకాలము విక్టోరియా పురమందిరమునందలి ఆంధ్రమహాసభ మూయబడెను.

భార్యావియోగము పొందిన శ్రీ సాంబమూర్తిగారికి మా సానుభూతి నందజేయుచున్నాము.

అంత్యక్రియలు

బెజవాడ, ఏప్రిలు 25:—

ఈ రోజున దహనసంస్కారములు జరిగెను. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు మొదలుగవారు చాలామంది శవము వెంబడి దహనసంస్కారమునకు స్మశానమునకు పోయిరి. (స్వ. వి)

నిజాంరాష్ట్ర నవమాంధ్ర మహాసభ

ఆహ్వానసంఘంఏర్పరుపబడుట

హన్మకొండ, ఏప్రిల్ 24:—

18 వ ఏప్రిల్ నాడు జరిగినసభలో శ్రీయుత పర్చూరంగారావుగారు పై సభ ఆహ్వాన సంఘాధ్యక్షులుగ నెన్నుకొనబడిరి. వరంగల్ పట్టణమునకు సమీపమునున్న ధర్మవరంలో సభజరుగు యేర్పాట్లు యీ వారములో ప్రారంభమగును. స్థానికనాయకులు కార్యకర్తలు విరాళాలు ప్రోగుచేయుచున్నారు. గ్రామాదులలో బాగాపర్యటనము చేయుచున్నారు.

స్థానికవర్తకులుగూడ తోడ్పడుచున్నారు

ఓరుగల్లు ఆంధ్ర మహాసభాధ్యక్షులు శ్రీ జమ్నాపురం కేశవరావుగారు ఇక్కడి ఆహ్వాన సంఘమువారితో సభవిషయము మాట్లాడి నేడు యెఱుపాలెం పోయిరి.

శ్రీ పర్చూరంగారావుగారు రామకోటీశ్వరరావుగార్లు ఖమ్మం, మధురతాలూకాలలో పర్యటననిమిత్తము బయలుదేరినారు.

సభ జరుపుటకు అనుమతి ఇవ్వవలెనని నేటిదినం ప్రభుత్వంవారికి విజ్ఞప్తి పంపబడినది. (బ. వి.)

శ్రీ రామాయణం సత్యనారాయణగారి విడుదల

బల్లారిజెయిలు ఇబ్బందుల వివరణ

కాకినాడ, ఏప్రిలు 23:—

కాకినాడ వాస్తవ్యులు డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు క్రింద 19 మాసములు శిక్షపడిన కార్మికనాయకుడు శ్రీ రామాయణం సత్యనారాయణగారు ఈ నెల 17 వ తేదీని బల్లారి సెంట్రలు జెయిలునుండి విడుదలయి యీ రోజు కాకినాడ జేరిరి. వీరు శిక్ష పూర్తిగ అనుభవించిరి.

బల్లారి సెంట్రలు జెయిలులో యిప్పుడు సుమారు 90 మంది రాజకీయఖైదీలున్నారనియు, అక్కడ ముఖ్యముగ నీటి యిబ్బంది హెచ్చుగ నున్నట్లు వీరు తెలియజేయుచున్నారు. గాలివిషయమై కూడ వీరు కష్టపడుచున్నారు. మరొక జెయిలుకు మార్పు జేయబడవలెనని వీరి అభిప్రాయము.

(స్వ. వి.)

నిడదవోలు పంచాయితీ బోర్డు

నిడదవోలు, ఏప్రిలు 23:—

నిడదవోలు పంచాయితీ బోర్డును ఒక సంవత్సరంవరకు రద్దుచేసినందున శ్రీ కందుల విద్యాసాగరుగారు స్పెషలు ఆఫీసరుగా నియమింపబడ్డారు. ఈయన కొలది రోజులక్రిందట చార్జీతీసుకున్నారు. వీరికి బోర్డు వ్యవహారములు పరిచయము చేయుటకు గ్రామపెద్దలు కొందరు వీరికి శ్రీరామా ఆయుర్వేద నిలయములో టీ పార్టీచేశారు. (స్వ. వి.)

ఆంధ్రమహాసభ ఆర్థిక ఉపసంఘ సమావేశము

బుజవాడ ఏప్రిల్ 25:—

విశాఖపట్టణములో జరిగిన ఆంధ్రమహాసభ తీర్మాన ప్రకారము మహాసభ ఆర్థిక వ్యవహారమును గురించి ఆలోచించుటకుగాను 29-4-42 తే సాయంత్రము 5-30 గం. న గృహమందు (బెజవాడలో) ఆంధ్రమహాసభ ఆర్థిక ఉపసంఘసమావేశము జరుగునని కాకరపర్తి భావనారాయణశాస్త్రి (సమావేశకర్త) గారు వ్రాయుచున్నారు.

కళ్యాణదుర్గం తాలూకా కాంగ్రెసు సంఘం

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 22:—

ఈనెల 18 వ తేది కళ్యాణదుర్గం తాలూకా కాంగ్రెసు సంఘం వారు శ్రీ గాంధి ఓబయ్యగారితో టలో సమావేశమై నూతనకార్యవర్గమును శ్రీ కండాచారం తిరుమలరావుగారి అధ్యక్షత క్రిందయెన్నుకొనిరి. శ్రీ కంబదూరు భీమరావుగారు "ప్రెసిడెంటు"గను, శ్రీ పాళ్యం ఆంజనేయులుగారు "కార్యదర్శి"గను, శ్రీ బి. యెరిస్వామి, తరిగోపుల చన్నయెర్రిప్ప, సోంపల్లి రామప్ప, శ్రీ అనంత నారాయణప్ప, టి. ఒన్నూరప్ప, శ్రీ పి. వెంకటరమణప్ప, శ్రీ గాంధి ఓబయ్యగార్లు కార్యనిర్వాహకవర్గ సభ్యులు" గను యేకగ్రీవముగ ఎన్నుకొనబడిరి.

తాలూకా శాంతిదళాధిపతిగ యజమాన్ నారాయణశర్మగారు ఎన్నుకొనబడిరి.

శాంతిసైనికదళాధిపతికి సహాయకులుగ శ్రీ కె. క్రిష్ణమూర్తిగారిని, శ్రీ హీరాళ వెంకటేశులుగారిని, శ్రీ ఐ. ఓబయ్యగారిని, శ్రీ అనంత నారాయణప్పగారిని, శ్రీ రెడ్డి శింగరప్పగారిని యెన్నుకొనిరి. (ఇ. బి.)

మద్రాసు తీర్మానం నాయకుల ఖండన

(1 వ పేజీ తరువాయి)

ర్యను హర్షించటానికిముందు కాంగ్రెసు బాగా దూరంఆలోచించుకోవాలని హెచ్చరిస్తున్నాను.

కాంగ్రెసు జారిపోతుంది

హిందూమహాసభ కార్యసంఘసభ్యుడు లాలా హరిరాంసేఠ్ ఇల్లా చెప్పారు, వెనుకటికిమల్లేనే సమయం వచ్చినప్పుడు కాంగ్రెసు జారిపోతుందనీ, లీగువలలో పడిపోతుందనీ చెప్పటానికి ఈ మద్రాసుమహాసభల చర్చయే తార్కాణమని హిందువులంతా గుర్తించాలి. హిందువులకు జరిగే ద్రోహాన్ని నిరోధించటానికి హైందవజాతీయాన్ని హృదయసమానంగ ఎంచుకొనే హిందూనాయకులంతా ఆదుకొని అరమరలేక ఈ చర్యను ఖండిస్తే తప్ప ప్రయోజనంలేదు.

యుక్తమైన హితవు

బొంబాయి, ఏప్రిల్ 25:—

శ్రీ ఎస్. ఎం. జోషీ (ఎం. ఎల్. ఎ. సెంట్రల్) గారీ క్రింది ప్రకటన చేస్తున్నారు:—

పాకిస్థాన్‌ను అంగీకరించమని కాంగ్రెసుకు శ్రీ రాజగోపాలాచారి హితవునిచ్చినచోలా మంచిపనిచేశాడు. లీగు కట్టుకువస్తే తప్ప ఇప్పుడు మనకు జాతీయప్రభుత్వం సాధ్యంకాదు' జపాను ఉధృతానెదుర్కొవాలంటే ఈ జాతీయప్రభుత్వం అవసరం. అందువల్ల ఈ తీర్మానం హర్షించదగినదేనని నా అభిప్రాయం.

'ముస్లింలీగు కోర్కె నంగీకరిస్తే మద్రాసులో ప్రభుత్వం పెట్టుకొనేందుకు అడ్డేమీ ఉండదు. మైతే కాంగ్రెసు ఒకరాష్ట్రంలో ఒక పద్ధతి, ఇంకో రాష్ట్రంలో ఇంకో పద్ధతి అవలంబించి కాంగ్రెసు జాతీయ సంస్థను బలహీనపరుస్తుందా అని నాశంక.

కర్నూలుపథాన్ సంఘ ఆమోదం

కర్నూలు, ఏప్రిల్ 25:—

24 తేదినిజనాబ్ ఎల్. అబ్దుల్ సలాంఖాన్ సాహెబు బహదూర్ అధ్యక్షతను కర్నూలు పథాన్ సంఘసభ జరిగింది. సభను కార్యదర్శి మున్సిపల్ కౌన్సిలరు అయిన జనాబ్ మూసాఖాన్ సాహెబు బహదూర్ పిలిచారు. ముస్లింలీగు సహేతుకంగా ఆడుగుతూన్న పాకిస్థాన్‌కు అంగీకరించమని పార్టీసభ్యులను కోరి ఆ ప్రకారం తీర్మానం చేయించిన శ్రీ సి. రాజగోపాలాచారిగారి వివేకవంతమైన సూక్ష్మబుద్ధిని ప్రశంసిస్తూ వారికి ఏకగ్రీవంగా ఈ సభ వారు అభినందనాలందజేస్తున్నారు.

లక్నో ముస్లింలీగు హర్షం

లక్నో, ఏప్రిలు 25:—

పాకిస్థాన్ ఎడ సి. రాజగోపాలాచారి వహించిన వైఖరికి లక్నో ముస్లింలీగు సమితికి చెందినవారు హర్షిస్తున్నారు. లీగు, కాంగ్రెసులమధ్య జరిగిన సంప్రదింపులుఫలితంగా ఇవి జరిగినవనీ, క్రిప్సు అడ్డురావడంమూలాన ఆగిపోయినవనీ, అధికారరీత్యా ఇప్పుడేమీ చెప్పేది లేకపోయినా, ఇది బాగానే ఉందన్నారు.

హిందూమహాసభవారు కారాలు మిరియాలు నూరుతున్నారు.

గాంధిజితో సి. ఆర్. సర్దారుల సంప్రదింపులు

వార్ధా, ఏప్రిలు 25:—

శ్రీ సి. రాజగోపాలాచారి మహాత్మా గాంధీతో ఇవాళ సాయంత్రం మద్రాసు శాసనసభా కాంగ్రెసుపక్షంవారు గావించిన తీర్మానాన్నిగూర్చి రెండుగంటలు సంప్రదించాడు.

అంతకుపూర్వం సర్దార్ పటేల్, శంకరరావుదేవ్ గారలు గాంధీజీతో ఆరుగంటల సేపు మాట్లాడారు.

సేవాగ్రాంలో నిన్న మధ్యాహ్నం దీర్ఘకాలం సంభాషణలు జరిగినవి.

ఇక్కడకు వచ్చిన కాంగ్రెసునాయకులు వరుసగ అల్లాబాద్ అ. భా. కాం. సంఘ సమావేశానికి వెడుతున్నారు.

మహాత్ముడు అలహాబాద్ సభలకు హాజరగాడు.

కొత్త ఇండియా హైకమీషనరు

లండనులో స్వాగతము

లండను, ఏప్రిలు 25:—

క్రొత్తగా నియమింపబడిన ఇండియా హైకమీషనరగు సర్ ఆజీజుఅలీహుక్కు గారు శనివారంసాయంకాలం లండను చేరిరి. ఆనాడు ఇండియా కార్యదర్శిగారు బర్మింగహాంలో పనిఉండి పోవుటచేత, వారితరపున యం. జే. క్లాసనుగారును స్వాగతమిచ్చిరి. ప్రస్తుతం హైకమీషనరుగా వ్యవహరిస్తున్నలాలగారును, హుస్సేను సుహృవర్దీ గారును తదితరమిత్రులును వారికి స్వాగతమిచ్చిరి.

1942 నవరోజి యంత్రములు ఇప్పుడు సిద్ధముగా నున్నవి

ఇప్పుడే యీరక్షణ మీకు కావలయును !!

స్త్రీలైనవైన పురుషుడుగాని, స్త్రీగాని యిప్పుడు యీ రక్షణ లేకుండ యుండగూడదు. రానున్న కష్టపుదినములలో యీజ్యోతి మీకు మార్గదర్శకము. నవరోజీశక్తి అజేయమైనది, అగోచరమైనది, అద్భుతమైనది. ప్రాచీన ఋషుల ఆధ్యాత్మిక సాధనము. అది సంవత్సరములకొలది వేలకొలది ప్రజలకు ఆరోగ్యము, ఐశ్వర్యము, సౌఖ్యము చేకూర్చుచున్నది.

మార్చి 21 నవరోజ్ దినము. మానవకోటిని సంవత్సరముపొడుగునను కాపాడుటకు యీ మహాశక్తి ఉచ్చాటన చేయబడిన దినము. యంత్రములు కొద్దిగామాత్రమేకలవు. కాని కోరువారు యెక్కువ. ఆశాభంగము నొందక మీ 1942 యంత్రమును యిప్పుడే తెప్పించుకొనుడు.

ఒక ముఖ్య వార్త

నవరోజీభక్తు లందరకు—వారెచ్చట నున్నను సరే ముఖ్యముగా గమనించవలసిన విషయము.

మీ రున్నచోటనే వుండి ఎ. ఆర్. పి. మొదలగు రక్షకసంస్థలకు తోడ్పడుడు. నవరోజీని నమ్మి పౌరవిధిని నెరవేర్చుడు. మీరు స్థలము మార్చినచో ముఖ్యభక్తునికి వ్రాసుకొనుడు. ఈ అవసరసమయమున ప్రయోజనకరమగు మంచి వర్తమానమును తెలుసుకొందురు. నేడే వ్రాసుకొనుడు.

*

నవరోజి చేయునది

1. మంచి పదవిని చేకూర్చును.
2. ప్రయాణములు మంచి వ్యాపారము చేకూర్చును.
3. పరీక్ష మొదలైన పాటిలో జయము.
4. వివాహము, ప్రేమ మొదలగు నమస్యలను పరిష్కరించును.
5. దావాలలో సాయపడును.
6. పోటీదారులపై వత్రువులపై న జయము.
7. దురలవాట్లను, దుర్వ్యవహారముల నుంచి తప్పించును.
8. వ్యక్తిత్వము, ఆత్మశక్తిని వృద్ధిచేయును.
9. పై అధికారుల మన్ననలను పొందించును.
10. అనుకున్నట్టి, అనుకోనట్టి మార్గముల ద్వారా అస్తివచ్చును.
11. మంచి ఆరోగ్యమును చేకూర్చి శారీరక బాధలను రూపుమాపును.
12. కుటుంబప్రేమ, సాంఘిక కార్యసాధ్యత ఒనగూర్చును.

నవరోజి ఖరీదు

1. ఆరునెలలవరకుస్థిం. 1 కార్యము కొనసాగుటకు వెండి తొయిత్తు రు. 3.
2. 12 మాసములవరకు నెం. 1 నుంచి 4 వరకు గల కార్యములు సిద్ధించుటకు వెండి తొయిత్తు రు. 6.
3. 5 సంవత్సరములవరకు 12 కార్యములు సిద్ధించుటకు వెండి పై బంగారు పూతపూయబడిన తొయిత్తు రు. 24.
4. ప్రత్యేక విజయ యంత్రము "ఎ"—నెం. 3 లాటిదే, గాని ప్రస్తుత అవసరములను తీర్చునది. యిట్టి అపాయము నుండినైన నవరోజీదేవతలు మెట్లపుడు కాపాడు చుందురు. రు. 35 లు.
5. ప్రత్యేక విజయయంత్రము "బి" పైన తెల్పిన "ఎ" లాటిదే అధికశక్తి గలది. కుటుంబమున కంతకు ఉపయోగపడును. కుటుంబములోని వారి నేర్లను తెల్పుకొనుడు. రు. 80.

గ్యారంటీ

నవరోజీ సామర్థ్యము లేనిదని రుజువు చేయువో ఖరీదు వాపసు చేయబడును. ఆచరణ సాధ్యముకాని నిబంధన లేవియు లేవు. మీ రేమియు నష్టపోరు. ఈ యంత్రము పనిజేయునివో మీడబ్బు మీరు పొందవచ్చును.

వైస్రాయి భవనము నుంచి!

నవరోజీ నాకు చాల తృప్తికరముగా నున్నది. ఆ సౌఖ్యము, ఆరోగ్యమును చేకూర్చినది. (సం) సి. యల బీట్సన్, సెక్రెటరీస్ ఆఫీసు, వైస్రాయి హౌస్, న్యూఢి

ముఖ్యము

అతివ్యయముతో ముద్రించిన "ది మాస్టర్ పవర్" అను పుస్తకము జయమును, సుఖమును యెట్లు సాధింపగలదో తెల్పును. ఒక ప్రతికొరకున్ను 96 పేజీల యోగ్యతా పత్రములకున్ను పోస్టేజికిగాను 4 ఆణాలు చిల్లును పంపి పంపబడును. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.

HABIBULLAH SAHEB, No. 18, NAVROZ LODGE BANDRA - BOMBAY.

మదరాసు రేడియో

(27-4-1942)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం. 7-0 గం. శ్రీమతి వి. సుబ్బులక్ష్మి (గాత్రం) 7-30 గం. తెలుగు వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. సంగీతం. 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం. ఫిలింపాటల రికార్డులు. 8-30 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీమతి వి. సుబ్బులక్ష్మి (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ యస్. రామమూర్తి (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. శ్రీ టి. బాలసుబ్బరాయలు (ఫిడేలు) 2-40 గం. ఫిలింపాటల రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. శ్రీ టి. బాలసుబ్బరాయలు (ఫిడేలు) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీ తిత్తి కృష్ణయ్యగారు (గాత్రం) 5-45 గం. శ్రీ దిలీపకుమార రాయ (గాత్రం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-10 గం. బదులుదాడి. 6-25 గం. వాణిజ్య వార్తలు. 6-30 గం. తెలుగులో వార్తలు. 6-45 గం. తమిళమున వార్తలు. 7-0 గం. సంగీతం. 7-5 గం. శ్రీ యస్. రామమూర్తి (గాత్రం) 7-30 గం. అమెరికా పారిశ్రామికబలముగూర్చి జి. డి. నాయుడు గారిచే తమిళప్రసంగం. 7-45 గం. తిరుచినాపల్లిలోవలె. 9-0 గం. వసంతకాలము గూర్చి ప్రసంగం. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ (బి. బి. సి. ప్రసారం) 9-55 గం. బి. బి. సి. ప్రసార శ్రవణం. 10-0 గం. శ్రీ తిత్తి కృష్ణయ్యంగారు (గాత్రం) 10-30 గం. ముగింపు.

(41.27 మీటర్లు.) సాయం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(60-98 మీటర్లు.) 6-0 గం. నుండి 6-15 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-15 గం. కన్నడమున వార్తలు. 6-25 గం. నుండి 6-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 6-45 గం. గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) 7-5 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. గ్రామఫోను రికార్డులు. 10-0 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 10-30 గం. ముగింపు.

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (896 మీటర్లు.) ఉదయం. 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. గ్రామఫోను రికార్డులు. 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం. ఫిలింపాటల రికార్డులు. 8-30 గం. శ్రీ తిరుచెరె కల్యాణసుందరం సోదరులు (నాగస్వరం) 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. ఫిలింపాటల రికార్డులు. 1-30 గం. ఆంగ్లమునవార్తలు. 1-35 గం. శ్రీ యస్. యస్. కల్యాణసుందర దేశికరు (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-30 గం. తమిళవాఙ్మయముగూర్చి — కె. వజ్రవేలు మొదలిగారిచే ప్రసంగం. 2-35 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. శ్రీ తిరుచేరె కల్యాణసుందరం సోదరులు (నాగస్వరం) 5-45 గం. సంగీత పాఠం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-10 గం. బదులుదాడి. 6-15 గం. గ్రామీయులకై ప్రసారం. 6-45 గం. తమిళమున వార్తలు. 7-0 గం. శ్రీ కల్యాణసుందర దేశికరు (గాత్రం) 7-15 గం. వార్తావిమర్శ (తమిళం) 7-30 గం. ప్రకటనలు, రికార్డులు. 7-45 గం. శ్రీ కాశైకుడి సాంబశివయ్యరు (వీణ) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ. 9-55 గం. బి. బి. సి. ప్రసార శ్రవణం. 10-0 గం. ముగింపు.

"కానబిన్

అన్నివయస్సులయందు శ్రేష్ఠమైన దగ్గు మందు

రొమ్ముపడిశము, ఉబ్బ కోరింత దగ్గు, పడిశ గొంతు రాచుకొ మొదలగువాటికి త్వ గుణమిచ్చును.

BENGAL CHEMI Calcutta - Bomba

మద్రాసు ఏజెంట్లు:—ఎన్. దేశాయ్ గాన్‌డర్ & కో., 41, బండ

అడ్రెసు మా

అడ్మినిస్ట్రేటర్ జనరలు, ట్రస్టీ అఫిసల్ రిసీవరు, మద్రాసు ఈ ఆఫీసు సబ్ కోర్టు బిల్డింగులు, కుంభకోణము నకు మార్చబడినది.

మనోవర్తులు, అలవెన్సులు రావలసిన బెనిఫిసియరీలు, అవి ఆలస్యము లేకుండ చెల్లింపబడుటకు గాను తమ అడ్రసు మార్పులను కుంభకోణమునకు 29-4-42 వ తేదీన గానీ ఆలోపునగాని తెలుపవలెను.

ప్రకటన

విశాఖపట్టణము హార్బరు పనికి 1942 సం॥ ఏప్రియల్ నెలాఖరున పనిలో చేరుడు.

ప్రెసిడెంటు లేబరు యూనియ

FREE!! Gold Talisma (Govt. Registe given by a sage in the pa of a Maharaja. Infallibly any disease and fulfils all des SHAKTI BHANDAR (Estd. 1 P. O. Auliabad (Sylhet) As

తమాషా—ఖులాసా!

❋ భావసంచారి ❋

శ్రీరాముని దయచేతను
సారూఢిగ సకలజనులు సౌరాయనగా
ధారాళమైన నీతులు
నోరూరగ జవులుబుట్ట నుడివెద సుమతీ.

టీక. సుమతీ=మంచి బుద్ధిగలవాడా! ; శ్రీరాముని దయచేతను=భగవంతుడగు శ్రీరాముని అనుగ్రహమువల్ల ; ఆరూఢిగన్=త్రికరణశుద్ధిగా; సకలజనులు=సమస్త జనులున్నూ; సౌరాయనగాన్ = ఆహా యని ఆశ్చర్యపడునట్లుగా; ధారాళమైన నీతులు = ఎడతెగని నుంచి విషయములు; నోరు ఊరగన్=నోటిలో నీరూరునట్లుగా అనగా గ్రహించవలెననే కోరిక పుట్టునట్లుగా; చవులుపుట్టన్=రుచి కలుగునట్లుగా; నుడివెదన్=చెప్పెదను, పద్యం చిన్నదే. కాని, చిన్నదైనా, టీక ఉండాలి. బడిలో పిల్లలకు టీకాలు ఉండితీరాలి. టీకాలులేని పద్యాలుకూడా పిల్లలచేత చదివించరాదు. ఎప్పుడో చిన్నప్పుడు చదివిన సుమతీ శతకంలోని ప్రారంభ పద్యం ఇది. ఇంత సులభమైన, అందమైన కందములతో డెందము కందళింప పీనుల విందుగా, నోరూరగ చవులుబుట్ట నీతుల నీరీతిగా సజాతీయమైన యీ పెపోటులవంటి తేటతెనుగు మాటలతో ఘాటుగా మనసున నాటునట్లుగా యితనికి సాటిగా చెప్పిన మేటి కవి నాటికి నేటికి ఈ కర్ణాట సీమను కంచు కాగడాపెట్టి వెతకినా కన్పించడని నా నమ్మకం. ఈ శతకమును ఇంత సొంపుగా రచించిన కవి ఎవరో ఇంతవరకును ఎరుకపడక, కర్త తెలియని కావ్యంగానే ఉంది. ఘట్టు బ్రభువు అనే అతను రచించినట్లుగా కొందరు ఆచూకీతీసారని విన్నాను. బడిపిల్లలు చదువుకొనే ఎక్కాలలో ఎవరు రచించినవో ఎవరైనా చెప్పగలరా? వేదము లెవరు రచించారంటే బ్రహ్మముఖములో నుంచివచ్చినవే అని నిగ్గారణ చేసారు. ఆబ్రహ్మముఖంలోనుంచే ఎక్కాలుకూడా వచ్చాయని చెప్పవలసిందే లేకపోతే, బడిపంతులుగారి తలకాయలో నుంచి వచ్చినవని చెప్పాలి ఆలెక్కకు వత్తే ఏదైనా బ్రహ్మముఖంలోనుంచే రావాలి. కవిబ్రహ్మ ముఖంలోనుంచి వచ్చేది కావ్యం ఆకవికిమాత్రం ఎవడు ఇదంతా బోధించాడని ప్రశ్నిస్తే చెప్పిన పద్యాలన్నీ శ్రీరాముని దయచేతనే చెప్పగలిగినానని అంటాడు "పలికించెడివాడు రామభద్రుడు" అని జాబు చెప్పుతాడు. కాబట్టి కవిబ్రహ్మకన్నా రామబ్రహ్మం ఎక్కువైనవాడని నిర్ణయించవలసివస్తుంది. పోనీ, రామబ్రహ్మమే కళాబ్రహ్మ అనుకుందాం. అతనికి మాత్రం కళా సృష్టిచేయ్యడాని కొక కవి చెంట ఉండవలెనా అక్కరలేదా? కళారాధన చేసే కళావంతులు కొందరు ఆతరిచుట్టూ ఉండవలెనా అక్కరలేదా? "అహం బ్రహ్మ" అని ఇంకొకడు అంటే చెంతన చేరనిస్తాడా? అందరూ తన్నాశ్రయించుకొని ఉంటే, తనకు ఎవరిమీద అనుగ్రహం కలిగితే, వాళ్లకుమాత్రం బీజాక్షరాలు వ్రాసి, వాళ్లపేర్లు పెద్దక్షరాలతో పత్రికలలో ప్రసిద్ధి కెక్కేటట్లుచేస్తాడు. తారాబాలాన్ని బట్టి పేరు ప్రసిద్ధిలోకి వస్తుందిగాని బ్రహ్మమాత్రం ఏం జేస్తాడని కొందరంటారు. కాని, బ్రహ్మ తలచుకుంటే ఒక్కొక్క తారను ఉచ్చదశలోకి తీసికొనివస్తాడు. ఉన్నతారలతోనే ఎత్తనాటకమైనా ఆడిస్తాడు. మూలపిల్ల కొరికితే చాలు. "బ్రాహ్మడి పెళ్లాం మాదిగవాని కూతురు" అన్నట్లుగా, సధ్యకులాల వాళ్లకిచ్చి పెళ్లి చెయ్యకుండా, పరాసరి బ్రాహ్మడికి ముడిపెట్టి, ఆ మూలపిల్లకే బ్రహ్మరథం పట్టిస్తాడు. కవిబ్రహ్మలను పలికించే రామబ్రహ్మం అటువంటి చతురాననుడు.

బ్రహ్మకు బ్రాహ్మడంటే అభిమానమూ ప్రేమపడకూడదు. పొన్న నొక హరిజనకవికి ఆంధ్రదేశంలోనే నిండు పండితసభలో సత్కారం జరిగింది.' బ్రహ్మకూలంగానే పలభేదాలన్నీ ఏర్పడినప్పటికీ, నిజంగా కులభేదములను కాపాడవలెననే మనోవ్యాకులము బ్రహ్మకులేదు. అందుకనే శంకరాచార్యుల వారు "చండాలోస్తు సతు ద్విజోస్తు గురురిత్యేషా మనీషామమ" అన్నారు. చండాలుడైతే నేమి ద్విజుడైతే నేమి, బుద్ధిశాలియైనవాడే నాకు వందనుడన్నారు. కనుక, "సుమతీ"- ఓమంచిబుద్ధిగలవాడా!- సుమతీశతకం ఎవరు రచిస్తేమనకెంగుకు? నన్నయభట్టు నియోగిఅయితే నేమి? వైదికిఅయితే నేమి? కవిబ్రహ్మలను సృష్టిచేసికవిబ్రహ్మల చేత పలికించే రామభద్రునకు లేని పట్టుదల మనకెందుకు? ఉమర్‌అలీషాకవి పాఠకులకు "నోరూరగ చవులుబుట్ట నుడివిన" పద్యాలు అపథ్యాలవుతాయా? అని చదివితే అవిపేషలవుతారా?

"శ్రీమాన్" అనగానే "ఆడియేట్" అనవలెనా? "ముసల్మాన్" అనగానే "సలాం" చెయ్యవలెనా? "శ్రీమాన్" అన్నంతమాత్రమున శ్రీవైష్ణవుడూకాడు "ముసల్మాన్" అన్నంతమాత్రమున ఢిల్లీ సుల్తానూకాడు. ఒకరికంటే ఎంకొకరి ఎక్కువ ఏమీలేదు. పైనుంచి ఒక్క బాంబు పడినదంటే ఇద్దరూ కలిసి ఒక్క గోతిలో దిగవలసినవారే. ఎంత గొప్ప సాహెబ్బుగారైనా, ఎంత పెద్ద డాడీపెంచినా, విమానదాడిముందర ఆడ్డి ఎందుకూ పనికిరాదు. ఎంత శ్రీవైష్ణవుడైనా శైవులుఊదే శంఖనాదం తమ చెవినిపడకూడదని ఎంతఛీస్కొంచినా విమానదాడి శంఖం వూదుగానే పైనున్న విమానాన్ని కన్నెత్తి చూడకుండా ఏదారీకన్పించకపోతే నడిదారిలోనే అధమం భూశయనం చెయ్యాలి కరయుగములు చరణంబులవగైరా "ధరిధరణి మోపి మ్రొక్కి" నట్లుగా సాష్టాంగప్రణామంబు లాచరించి నేలమీదనే శయనించి బాంబుదెబ్బ తప్పించుకోవాలి. ప్రళయభీకరంగా బాంబుపడితే "హరహరమహాదేవ్" అని స్మరించుకొనక తప్పదు. మలయాజయించిన లయకారుడే మన కాలయముడు కావచ్చు. సకలకువలయ విలయకారుడైన సాంబసదాశివున్ని స్మరించి శివధ్యానంచేసిన మార్కండేయులవారిని కాలయముడుకూడా ఏమీచెయ్యలేకపోయినాడు నిజంగా మనదేశంలో యీ శత్రువిమానదాడిచే భయకంపితులైన ప్రజలకందరికీ రక్షణోపాయం చూపించవలెనంటే, ప్రతియింటిలోను శివలింగప్రతిష్ఠ చెయ్యడమే ఉత్తమమైనపద్ధతి 'విమానదాడి హెచ్చరిక చేయబడినతోడనే "హర! హర! శంకర! సాంబసదాశివ! సాంబసదాశివ!" అని జపంచేస్తూ మార్కండేయునివలె సాంబసదాశివుని సన్నిధిని సాష్టాంగపడితే చాలు. మార్కండేయులంత ఆయుస్సులో చిరంజీవులమై వర్ధిల్లగలము. విమానదాడి రక్షణలకు తగిన గోతులన్నింటిలోను అటువంటి సౌకర్యములు చేసితీరాలి. రాజబాటలమీదను, రహదారి రస్తాలమీదను ఎన్ని శివలింగములను ప్రతిష్ఠచేస్తే అంతమంచిది. రాజమహేంద్రవరం వంటి మహానగరంలో ప్రజలు అనవసరంగా భయపడి పారిపోతున్నారు. అది గోదావరీతీరం. కోటిలింగాలున్న గోదావరీతీరంఅది. దివ్యమైన, శివంకరమైన, అభయంకరమైన కోటిలింగాలుగల పుణ్యక్షేత్రమును విడనాడి కొని, మరుమూలకోనసీమ పల్లెగ్రామములకు సంగ్రామభయంచేత, పురుషసింహములు కూడా గ్రామసింహములవలె లోకుడిచి, గుండెజారి, ఏరుదాటి పారుగూరికి పోవడం త్రిలింగదేశాని కొక కళంకంగా ఉంది. అయితే, వచ్చినలోపం ఏమిటంటే ప్రతాపరుద్రునికాలంలో ఉన్న వైదీక్షయా కాలంలోలేదు. ఆ వీరశైవం మళ్లీ వస్తేనేగాని, "హళ్ళరభళ!" అనే తెనుగు వీరులతెగువ మళ్లీరాదు. "ఢిల్లీసుల్తాన్ పట్టుకపోతాన్-మూడేసెలలాకు పట్టుకపోతాన్" అని సవాలుచేసే యుగంధరుడు మళ్లీ అవతరించాలంటే, ఆ వీరశైవం మళ్లీరావాలి కాని, మన తెనుగువాళ్లందరిలో వీరశైవం వృద్ధికావాలని శ్రీవైష్ణవులైన శ్రీమాన్ రాజగోపాలాచారిగారు శ్రద్ధవహించి పని చేస్తారా? ఆ విషయమే నాకు సందేహంగా ఉంది. ఆయన యుగంధరుడంతవాడని అంటారు అందుకని ఆయనకూడా పిచ్చివాని వలెనే ప్రవర్తిస్తున్నాడని ఎవడైనా అనగలడా? పిచ్చివానివలె ప్రవర్తిస్తూ ఢిల్లీలో ఏ ముసల్మానులనైనా ఆకర్షించ గలిగినాడా? రేపటిరోజున శత్రువులు మద్రాసు మీద దక్షవచ్చి తుపాకులు కాలిస్తే, హిందువులూ మహమ్మదీయులు ఏకం కావలెనా? అక్కరలేదా? హిందూస్తానూ లేదు, పాకిస్తానూలేదు, తుపాకిస్తాను అవుతుంది.

అయినా, విమానదాడిరక్షణ ఏర్పాట్లు ఇంకా కట్టుదిట్టంగా చెయ్యవలసిన పని చాలా ఉంది. ఈ విషయంలో నాకు మాప్రకాశరావు చెప్పినసలహా బాగా ఉంది. కందకాలు త్రవ్వడం, గుహలు నిర్మించడం, బాకాలు ఊదడం, హెచ్చరికలుచేయడం, దీపాలు ఆర్పడం అన్నీ బాగానేఉన్నాయి. కాని, ప్రజల సాధక బాధకములు ఇంకా మరికొన్ని ఆలోచించవలసినది. నడిపీఠిలో ఆడవాళ్లూ మొగవాళ్లూ కలిసితిరుగుతూ ఉండే సమయంలో విమానదాడి శంఖం ఊదగానే, ఆడవాళ్లు ఏ కందకములలోనికి వెళ్లాలి? మొగవాళ్లు ఏ కందకములలోనికి వెళ్లాలి? ఆడవాళ్లు ఏ గుహలలోకి వెళ్లాలి? మొగవాళ్లు ఏ గుహలలోకి వెళ్లాలి? యుద్ధ సమయంలోనే ఎటువంటి వానికైనా బుద్ధినలించిపోతుంది? భయంచేతనే ఒకరి నింకొకరు ఆశ్రయించవలసివస్తుంది. అర్జునుడంతవాడు కురుక్షేత్ర రణరంగం చూచేసరికి కాళ్లుచేతులు గజగజలాడి, గాండీవం క్రింద పెట్టి ప్రక్కనున్న కృష్ణమూర్తి కాళ్లు పట్టుకొని "స్వామీ! నాకు గుండె దడదడలాడుచున్నది ఏంచెయ్యను?" అని కాలిలించుకొన్నాడు. కంగారుపడి గాభరా లింగనం చేసుకొన్నాడు. కాబట్టి ఆ సమయంలో అక్కడ సుభద్రాదేవి ఉన్నట్లయితే, "పట్టపగలే, యుద్ధరంగంలో పదిమందిమధ్యనైన బడికాపిలింగొనడమేమిటీ? మీకేమైనా మతిపోయిందా?" అని మొగమువాచేటట్లు చీవాట్లు పెట్టేది. బావగారు గనుక భగవద్గీతబోధించి రథరతిపట్టకుండా, ఇల్లు చేరుకుంటానన్నవాడికి మళ్లీ బిల్లు చేతికిచ్చాడు. కనుక, చెప్పవచ్చిన దేమంటే, యుద్ధసమయంలో విమానదాడి భయంవల్ల మతి భ్రమిస్తుంది గనుక, ఇప్పుడు తీసినకందకములలో స్త్రీలకొరకు ప్రత్యేకించినవేవో, పురుషులకొరకు ప్రత్యేకించినవేవో విచక్షణలేకుండా చెయ్యడం చాలా ప్రమాదకరం. "అంగనా మంగనా మంతరే మాధవం" అన్నట్లుగా స్త్రీలు పురుషులు అనే భేదం లేకుండా "బ్రతికి బట్టకట్టినదే చాలురా!" అని ఒక్కటే కందకములోనికి, ఒక్కటే గుహలోనికి చేరవలెనంటే, మనదేశంలో చాలా కష్టసాధ్యమైనవిషయం. అటువంటి ఏర్పాట్లుచేస్తే మాకు ప్రయోజనంలేదని మా చిత్రవాడలోనే చాలామంది ఆడవాళ్లు అన్నారు అదిన్నీగాక చుట్టుప్రక్కల గోతులులేకపోతే, వడిగోడ్డు మీదనే నూర్యనమస్కారాలు చెయ్యవలెనని విమానదాడిరక్షణాధికారులు హెచ్చరిస్తున్నారు. మొగవాళ్లు అట్లా చేసినా అనేవాళ్లెవరూ వుండరు. అసలయిన ఆడది అట్లాచేస్తే అంతకన్నా అప్రాచ్యమైన పని ఇంకోటిలేదు. నలుగురిలోనూ మళ్లీ తలయెత్తుకొని తిరుగగలదా? మంచిమంచి పట్టుచీరలు కట్టుకొని పట్టిమట్టినేల పరుండి చెడగొట్టుకుంటారా? స్త్రీలకు "మానంబే నగ మాటలే కవచముల్ మర్యాదలే భాగ్యముల్" అన్నారు. అందుకనే ఈ అవస్థలన్నీ మా కెందుకు? అని, మా ప్రకాశరావుమేనత్తతన కోడళ్ళతోసహా కాకినాడలో కాపురం ఎత్తివేసి చిత్రవాడకు చేరింది.

"తనవారు లేనిచోటన|
దన వించుక లేనిచోట జగడముచోటన్|
అనుమాన మైనచోటన |
మనుజునకునునిలువదగదుమహీలోనుమతీ!

"?"

శ్రీ అం॥ కృ॥ రా॥

'అడవిలోపల పండువెన్నెలల
అంద మెవరికో దేవా!—
శీర్ణసుమములకు శీతలాంటుకణ
సేచన మెందుకు దేవా!—

మకిలిపిట్ట కోకిలగళమందున
మధురవ మేలనో దేవా!—
వికటసాగ భీకర ఫణపేటిక
వెలరాయెందుకు దేవా!—

కాకిముక్కుతో దొండపండును
కలిపె దేలనో దేవా!—
నీకుసుఖము నీవారికి సుఖమో
లోకసంకటము దేవా!—'

గ్రంథ పరిచయం

పరతత్వరసాయనము

మదరాసు విశ్వవిద్యాలయ గ్రంథశాలలో "పరతత్వరసాయనము" పదన గ్రంథము. ఇది ఈశ్వరఫణిభట్టవిరచితము. దీనిని మదదాసు విశ్వవిద్యాలయము ప్రాచ్యపరిశోధన సంస్థ తెలుగు శాఖకు చెందిన శ్రీ కోరాడ రామకృష్ణయ్య, శ్రీ శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రి సంపాదించి పరిశోధించి ప్రచురించిరి.

"ఈపనివదర్శ ప్రతిపాదకమును, శాస్త్రికగోచరమునైన విషయమును సుబోధకమగునట్లు హృద్యములగు గద్యపద్యములలో కర్ణరసాయనముగా ప్రబంధించిన ఫణిభట్టు ఆంధ్రవాఙ్మయమున కొక నూతనాలంకారమును గూర్చినవాడయ్యెను. ఇట్టి గ్రంథమును జెడకుండనుంచినవారు లోకోపకారులు" అని సంపాదకులు వ్రాసిరి. ఇట్టి గ్రంథమును సంపూర్ణము ఆంధ్రలోకమున కందజేసిన యీసంపాదకు లభినందనీయులు. దీనివెల 1-8-0.

ఆంధ్రయోగ వాసిష్ఠము

ఆంధ్రయోగ వాసిష్ఠము వైరాగ్యప్రకరణమును మద్దూరి సాంబయ్యగారు, గుంటూరు, భాషాంతరీకరించి ప్రకటించిరి. ఇది సలిత మగు భామలో సుబోధకముగనుండునట్లు వ్రాయబడినది. వెల రూపాయి. గ్రంథకర్త పేర పరుచూరు వయా చీరాల అని వ్రాస్తే పుస్తకములు లభించును.

ఫ్రాన్సు పతనం

ఇంగ్లీషులో డి. యస్. ప్రిట్ గారు వ్రాసిన 'ప్రజాసామ్రాజ్యపతనం' అనేపేరుతో వ్రాసిన గ్రంథాని కిది తెలుగులో అనువరణ, కాప్రేడు తుమ్మల రచయిత, ఇది మద్రాసులోని సంస్కృతగ్రంథ మండలి రెండో ప్రచురణ. వెల 0-8-0. ఈపుస్తకం హిగిన్‌బాదమ్సులో అన్నిచోట్ల దొరుకుతుంది.

శ్రీ భక్త సింగరిదాసు

ఇది కామరాజు వంశోద్భవ భక్తశిఖామణి చరిత్రము. దీనిని దాసుగారి మనుమడు అనుభవానంద స్వాములవారు రచించగా కుమారుడు కామరాజు హనుమంతరావుగారు ప్రకటించిరి. ఈ ప్రకటన ఆంధ్రలోకస్తుత్యమును రంజనమును అయినదనుటకు సందేహములేదు. సిద్ధిబొందిన యీ మహాత్ముని కథ అందరును జదువదగినది. గృహస్థాశ్రమము నందుండియు భక్తి ముక్తిహేతు వనుటెట్లో యిట్టి చరిత్రలవలన తెలియగలదు. ఈ భక్తవర్యుని చరిత్ర శ్రీ త్యాగరాజు, తుకారాం, చైతన్య, శ్రీ రామకృష్ణ పరమహంస ప్రభృతుల చరిత్రలను బోలియున్నది.

ఇది రాజమహేంద్రవరం ప్రాక్‌పశ్చిమీ గ్రంథాలయ ప్రచురణములలో నొకటి. వెల ఒకరూపాయి. హిగిన్‌బాదమ్సు పుస్తకాలలో అమ్మకమునకు దొరుకును.

1942 సం. ప్రపంచభవిష్యత్తు

ఇంగ్లీషులో రాజవైద్య జీవారాం కాలిదాసు శాస్త్రులుగారు రచించిన యీ గ్రంథాన్ని విశ్వేస్ కే. యం. కరిబసవశాస్త్రులు గారు కర్నాటకములోను, తెలుగులోను ప్రకటించిరి. వెల 0-4-0. విరల్ ముద్రణాలయము, బళ్లారి అని వ్రాసిన యీ పుస్తకములు దొరుకును.

ఇండియాలో విశేషాలు

మద్దిరంగసాయకులుగారు శివాలయం పీడి, బెజవాడ - ఆనేతెహిమాచలం తిరిగి వచ్చి దేశవిశేషాలు, ఆచార వ్యవహారాలు అనేకం విమర్శక దృష్టితో వ్రాసిరి. ఖరీదు 0-4-0. గ్రంథకర్తపేర పై చిరునామాకు వ్రాస్తే ఈ పుస్తకం లభించును.

భారతీయ ధర్మశాస్త్రముల యుత్కృష్టత

ఇంగ్లీషులో ఎ. యస్. పంచాపకేశయ్యరుగారు బి. సి. సి. యస్. వ్రాసిన గ్రంథాని కిది అనువాదం. చెన్నపురి వాలిల్ల ముద్రణాలయమున ముద్రితము.

నేటి మహాయుద్ధము

జంగమకథగా నేటి మహాయుద్ధాన్నంతా ప్రయోగ కోదండరామశాస్త్రిగారు వ్రాసిరి. వెల పావులా. తెనాలి ఆంధ్రపబ్లిషింగ హౌసువారివద్ద యిది దొరుకును.

శాంతిని

ఇది చిత్రంలోపుట్టిన ఒక కొత్తపత్రిక. సంపాదకుడు ఉమేశ్వరరావు శిష్టా, గుంటూరు. సంవత్సరానికి చందా రూపాయి. ఇంగ్లీషులో 'మెరాల్' అనేపదానికి అనువాదం శాంతిని అంటారు సంపాదకులు. ఈ పదసాధుత్వాసాధుత్వాలను విచారించనక్కరలేదు. ఒకదానికొకపేరుపెట్టితే అంతా ఆపేరువాడితే వాడవచ్చు, లేదా వాడకూడదు. పత్రికపేరే అదికాబట్టి ఆపేరుతోనే పిలుస్తారుకదా!

త్రివేణి

శ్రీ కోలవెన్ను రామలింగేశ్వరరావు గారి పట్టుదల ప్రశంసనీయమైంది. త్రివేణికి కర్ణాటాశ్రమాన్ని సంపాదించిరి ఇప్పుడు త్రైమాసిక పంచికగా చెంగుమీరుమంచి వెలువడింది. కే. సంపద్గిరిరావుగారు సహాయ సంపాదకులుగా నున్నారు. సంవత్సరం చందా 5/- రూపాయలు. త్రివేణి నూత్నాశ్రమమున చిరస్థాయిగా నుంటుందని ఆశ.

ఈ వారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

ఏప్రిల్ 27-వ తేదీ మొదలు మేనెల 3-వ తేదీ వరకు వారఫలితాలు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారగను గాన ప్రమాణములుగ నెంచరాదు]

ధరలు

పట్టు, ఉన్ని ప్రత్తి, (బ్రోచి)

పట్టు ఉన్ని నిలచియుండును. ప్రత్తి వ్యాపారం రెండు తర్వాత కొంత ప్రోత్సాహకరంగా యుండడానికి పీలుకలుగుతుంది. పంటతగ్గినను రాజకీయపరిస్థితులవల్ల క్రయవిక్రయములు తృప్తికరంగా సాగవు.

బంగారు

చలామణి నిలచియుండును.

వెండి

2 వరకు శాంతించు మందముగాయుండి 3 నుండి త్వరగా హెచ్చును.

వాటాలు

రబ్బరు యంత్రములవాటాలు హెచ్చుగాయుండును.

ధాన్యములు - ఆహారవస్తువులు

వడ్లు గోధుమలు మందముగాయుండును కొయధాన్యములు పై వారమునుండియూ హెచ్చుగా యుండును. ప్రస్తుతము ఈ వారములో నిలిచి యుండును. మధుర వస్తువులు, మధురఫలములు, హెచ్చుధర కలిగివుండును.

వర్షము

ఆంధ్రదేశము మధ్యజిల్లాలలో తొలకరి వర్షములు కురియును.

శుభముహూర్తములు

మేనెల 3 తేది వైశాఖ బ 3 లు ఆదివారం సూర్యోదయాత్పూర్వం -45 గంటలకు వివాహములకు రహితం.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము)

ఈవారంలో ఆనేకరంగాల్లో మీ పరిస్థితులు చాలా తృప్తికరంగా యుండగలవు ఆరోగ్యం బాగా యుంటుంది. పైపుణ్యంతో ఉత్కృష్టకార్యసాధన కలుగుతుంది. మిత్రవృద్ధి, గౌరవం ఏర్పడుతుంది. ఋణదాతలన ఎదోవిధంగా తృప్తిపరుస్తారు. భార్యాబిడ్డల ఆరోగ్యం బాగా యుంటుంది. శాస్త్రశోధన చేయకలుగుతారు. ప్రయాణంసాగదు స్వైస్యులేమన్‌లో లాభం కలుగదు.

29, 30 శుభవార్త, మిత్రలాభం, ముఖ్యకార్యముల ముగింపు.

వృషభం

(కృత్తిక 2, 3, 4 పాదాలు; రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో 30 వ తేదీ శుక్రుడు ఉచ్చస్థితిని పొందుతాడు. కుటుంబంలో అంగారకుడు, కుటుంబాధిపతి వ్యయంలో యుండడంవల్ల ఆర్థికపరిస్థితి తృప్తికరంగా యుండకపోవడం ఇతరులు మీ కుటుంబవ్యవహారాల్లో జోక్యం కలిగించుకోవడంవల్ల మనస్సు చికాకుగా యుండడం ఏర్పడే సూచన లున్నవి. వృత్తివ్యాపారాలు ఉద్యోగంలో ఉత్తమంగా యుంటుంది, స్త్రీ సౌఖ్యం హెచ్చుగుంది స్వైస్యులేమన్ లాభించదు.

29, 30 ప్రయాణేచ్ఛ, సత్వరవర్తమానం, సౌఖ్యం.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు
ఆరుద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఈ వారంలో ముఖ్యంగా 30 వారాలు ముఖ్య కార్యక్రమం తృప్తికరంగా సాగదు. నౌకరీ, ఉద్యోగాలు సామాన్యంగా యుండవచ్చు వృత్తివ్యాపారాలు, స్వైస్యులేమన్ నష్టం తేల్చే సూచనలున్నవి. ఆర్థికఒత్తిడి హెచ్చుతుంది. అనుకున్న సహాయం సమయానికి రాదు. కుటుంబంలో అభిప్రాయభేదాలు, ఇరుగుపొరుగువారితో తగవాదాలు, కలుగుతవి. ఆరోగ్యం బాగా యుండదు. నూతనయత్నానికీ, ముఖ్యకార్య ముగింపుకూ 28, 1, 3 లాభకరం.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో మీ పరిస్థితులు సామాన్యంగా యుండగలవు. వృత్తి వ్యాపారాలు, ఉద్యోగం, ఒకమోస్తరుగాసాగినా, ఆవసరి కర్చులకు లోనవుతారు, భూవ్యవహారం అనుకూలంకాదు. సోదరులతో అభిప్రాయభేదం కలుగుతుంది సంఘంలో పలుకుబడి హెచ్చుతుంది. స్వైస్యులేమన్‌లో లాభం కలుగుతుంది. భోజన శయన సౌఖ్యం యుండదు. కాని వారు మీ యాత్మలకు ఆటంకం కలిగిస్తారు కాని జయం మీదే

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

యథార్థంగా నడుచుకుంటే ఎప్పుడూ లోటు కలుగదు. యోగ్యులు మీనమేషాలు పెట్టి హగ్గిస్తారు.

రాజ్యాధిపతి అష్టమంలోకి చేరడంవల్ల ఈవారంలో ముఖ్యంగా 3 వ తేదీ తర్వాత వృత్తి, ఉద్యోగాల్లో శ్రమ హెచ్చే సూచనలున్నవి. స్త్రీ సౌఖ్యం తగ్గుతుంది. వ్యాపారంలోలాభం, సంఘంలో పలుకుబడి హెచ్చుతుంది. సారస్వతసేవ కలుగుతుంది. వైరులను ధైర్యంతో ఎదుర్కోకలుగుతాడు. ప్రయాణం జరుగుతుంది.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు,
హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో మీకు లగ్నాధిపతి అష్టమంలో యున్నాడు కుజుడు సప్తమంలోకి రావడంవల్ల ఆనేకరంగాల్లో ఉత్సాహంతో సంచరిస్తారు. ఆరోగ్యం హెచ్చుతుంది. వ్యాపారములో అనుకూలం, సంఘంలో పలుకుబడీ హెచ్చే సూచనలున్నవి. ఆస్తులను కలుస్తారు. ప్రయాణంవల్ల సౌఖ్యంకలుగుతుంది. విలాస విహారములయందు మనస్సు పోవడంవల్ల ఖర్చు హెచ్చే సూచనలున్నవి. చదువుతృప్తికరంగా సాగదు.

తుల

(చిత్త 3-4 పాదాలు,
స్వాతి, విశాఖ 1-2-3 పాదాలు)

ఎట్టిక్లిష్టపరిస్థితిలోకూడా నిరుత్సాహానికి అవకాశం ఇవ్వకుండా సంతరించగల మనోబలం మీకు ఉన్నది. అయితే ఈవారంలో మీకు ఏదిచేయపోయినా సమాధానం కలుగదు. మనస్సు స్థిరంగాయుండదు. నౌకరీ ఉద్యోగాలలో తృప్తికరంగా సాగవు. వ్యాపారస్థితి ముందుగోయి, వెనుకనూయిగా కొనసాగుతుంది. ఓర్పుయుండండి. మే రెండవ వారాన్నుంచీ మీకు అనుకూలపరిస్థితులు ఏర్పడుతవి. ఉత్తరప్రత్యుత్తరాలు ఎక్కువగా జరుపుతారు.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

లగ్నాధిపతి అష్టమంలోకి చేరడంవల్ల మీపరిస్థితుల్లో ప్రోత్సాహంకలుగదు. ప్రత్యేక వ్యవహారాలు ప్రారంభించడానికి ఆటంకాలు కలిగేసూచనలున్నవి. నీచులవల్ల మనస్సుకు అలజడి కలుగుతుంది. అనుకున్న సహాయం సమయానికి రాదు. ద్రవ్యబాధ హెచ్చుతుంది. కుటుంబంలోనూ అనుకోని అభిప్రాయభేదాలు ఏర్పడుతవి. స్వైస్యులేమన్‌మాత్రం లాభకరం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ,
ఉత్తరాషాఢ 1 పాదం.)

ఈ వారంలో ముఖ్యగ్రహబలం అంతతృప్తికరంగా లేకపోవడంవల్ల యత్నకార్యం చక్కగా నుండు వెనుకటు ఆలోచించనిదే చేయకండి. ఆర్థికఒత్తిడి కొంత హెచ్చుతుంది. ఉద్దేశ్యాలు ఉద్రేక పూరితంగా యుండవు. వృత్తివ్యాపారాలూ, ఉద్యోగం పరిగానడవవు. స్వైస్యులేమన్ కొంతవరకు అవకాశం కలుగవచ్చు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం కలుగవచ్చు. ప్రయాణం తృప్తికరం కాదు. సహాయం సమయానికిరాదు.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4పాదాలు; శ్రవణం
ధనిష్ఠ 1, 2 పాదాలు.)

ఈ వారంతో తే 30 వ తర్వాత శుక్రుడు తృతీయానికి వెళ్లడంవల్లనూ, అంగారకుడు లగ్నాన్ని చూడడంవల్లనూ అనుకూలంగా అభివృద్ధిస్థితులు ఏర్పడినవనూ ఆర్థికఒత్తిడి హెచ్చేసూచన లున్నై. ప్రయాణం జరిగితే లాభంకలుగుతుంది. సంఘంలో మర్యాద, వృత్తి వ్యాపారాల్లో పలుకుబడీ హెచ్చుతవి. శత్రుబాధ తగ్గుతుంది. ధైర్యంతో యత్నకార్యాలను సాగించకలుగుతారు.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషమ, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

బాగోగులు విచారించుచే యేయక్షేమం మీరు చేయరు. అయినా ఫలం శ్రమకు తగినట్లు మీ చేతికి అందదు. ఈవారంలో మీ ఆరోగ్యం ఆర్థికస్థితులుసామాన్యంగా ఉంటుంది. యత్నకార్యాల్లో కాలవిలంబం ఏర్పడినా మెమ్మదిగా నెరవేరుతవి. శత్రుబాధ తగ్గుతుంది ప్రయాణం 2 వ తేది తర్వాత జరుగుతుంది. ప్రేమవ్యవహారాలు తృప్తికరంగా సాగవు. నూతనయత్నానికి 2, 3 తేదీలు అనుకూలం.

మీనం

(పూర్వాభాద్రపదపాదం,ఉత్తరాభాద్రపదతిరి)

ఈ వారంలో ముఖ్యగ్రహబలం కొంతవరకు బాగానేయుండడంవల్ల ఆరోగ్యఆర్థికస్థితులు బాగానేయుండగలవు వృత్తివ్యాపారాల్లో, ఉద్యోగాల్లో ప్రోత్సాహం కలుగుతుంది. గృహయత్నం నిలవబడవచ్చు కోర్టు వ్యవహారాలు అనుకూలం అవుతవి. స్వైస్యులేమన్ లాభిస్తుంది సత్వరవర్తమానం వస్తుంది. నూతనయత్నానికి ముఖ్యకార్య ముగింపుకూ ప్రయాణానికి 27, 29 మీనుల అనుకూలం.

బర్మాలో మూడువైపుల జపానీయ విజృంభణ

లాయికావునుండి శత్రువు టాంగ్గీనమీపం చేరెను

సాల్వీను, టాంగూ రంగములందు ఉగ్రమైన దాడులు

లండను, ఏప్రిలు 25:—

బర్మాలో జపానువారు తమయుక్తి కను గుణ్యముగ మూడువోట్ల ప్రత్యేకపోటులను సాగించుచున్నారని ఆనుకొంటున్నారు.

ఐరావతీ రంగమున వైశాసేనలు యోమాంగుయాంగు ఉత్తరమున పించాంగునదిని రక్షించుచున్నవి. మనసేనలు ఇప్పుడు ఇంకా కొంత ఉత్తరముననున్నవి, అని లండను అధికార బృందములు తెలిపిరి.

సిటాంగురంగమున టాక్టను సమీపమున తీవ్రమైన యుద్ధం జరుగుచున్నది. కరెన్నివద్ద మాడ్రోరంగమున జపానీయులు లాయికావు నుండి చాలా ముందుకుసాగి, టాంగ్గీ సమీపమునకు చేరినట్లున్నది. టాంగ్గీ తూర్పు హోరాంగునద్దను, టాంగ్గీ పడమట షెణ్యాంగునద్దను యుద్ధములు జరుగుచున్నవి, లేదా ఇప్పటికే జరిగినవి. చైనీయులు జయప్రదంగా బరులుదాడులు జరుపుచున్నట్లు వార్తలు సూచించుచున్నవి.

సిటాంగు రంగమున యుద్ధంజరుగుచున్న ప్రదేశానికి ఇంకా చాలా ఉత్తరమున షెన్యాంగునద్ద యుద్ధం జరుగుచున్నది. జపానీయులు ఇంకా ముందుకు నెట్టుకొని పోగలిగితే సిటాంగు రంగమున చైనీయుల రాకపోకలకు ప్రమాదం కలుగగలదు.

బర్మా అధికారప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిలు 25:—

బర్మా ప్రకటన:

ఐరావతీరంగము:—మరి మెట్ట యుద్ధం జరిగినట్లు ఇప్పటికీ వార్తలులేవు. మాండలేపై ఇంకొకవిమాన దాడి జరిగినట్లు తెలిసినది. చైనాదండు:—మిషన్ సంస్థానములద్వారా జపాను సేనల ఉత్తర పురోగమనమునుగురించి ఇటీవలివార్తలు గందరగోళంగానున్నవి. కాని జపానీయులు ముందుకు పోగలిగిరనిమాత్రం స్పష్టమైనది.

సాల్వీను, టాంగూరంగమున శత్రు ఉగ్రదాడులు

చంకింగు, ఏప్రిల్ 25:—

ఇవాళ వైశా అధికార ప్రకటనలో సాల్వీను, టాంగూరంగములందు జపానువారు అతితీవ్రంగా దాడులను సాగించుచుండుట తెలుపబడినది. "జపానీయము మ్మొనయంత్రసైనికదళములు లాయికావు ఉత్తరమున ఒక చోటికి చేరి, వారి విమానములు చైనావారి స్థావరములపై ఎడతెగక బాంబులు వేయుచుండగా ఇంకా ముందుకు సాగినవి. తీవ్రమైన పోరాటం జరుగుచున్నది. ఉభయపక్షములకు అమిత జననష్టము కలిగినది.

టాంగూ రంగమున స్వా, స్యిన్మాబా మధ్యప్రదేశంలో వారందినములు జరిగిన పోరాటమందు జపానువారికి 3000 పైగా జననష్టం కలిగినది. ఏప్రిలు 18–22 మధ్య నాలుగు దినములు స్యిన్మాబా సమీపమున జరిగిన యుద్ధంలో జపానువారు హతశేషులను మరి 8 వేల మందిని గోల్పోయిరి. చైనావారు మొత్తం హతశేషులు 1000 మంది నష్టమైరి. ఈవిధంగా శత్రునష్టం చైనావారికంటె అరింతలు అధికంగా నుండెను.

ఇప్పుడు ఎక్‌టాక్టక్ దక్షిణభాగమందు యుద్ధం జరుగుచున్నది. ఇరావతీ రంగమున మార్పులేదు. పిన్‌నదిపద్ద చైనా, జపానుసేనలు ఎదురెదురుగా నిలిచియున్నవి." అని ఆ ప్రకటన తెలిపినది.

క్రిప్సు రాయబారం

చాలా ప్రయోజనకారియైనది

ఇండియా కార్యదర్శి అమెరి ప్రసంగం

లండను, ఏప్రిలు 25:—

ఇండియా కార్యదర్శి యగు అమెరీగారు నేడు శనివారం బర్మింగుహాంలోని తమనియోజకవర్గమునకు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:

క్రిప్సుగారు ఇండియాకు వెళ్లి జరిపిన రాయబారములు చాలా ప్రయోజనకరములైనవని మంచిగుణమివ్వగలననియు కొంతకాలము పోయినపిమ్మట మనము గ్రహించగలము. బ్రిటిషువారు త్రికరణశుద్ధిగా వ్యవహరిస్తున్నారనే విషయమును క్రిప్సు వెల్లడించెను. ఈ సదుద్దేశనిరూపణమే ఉత్తరోత్తర ఎక్కువగా అక్కరకు రాగలదు. సద్యః ప్రయోజనకరం కన్పించకపోయినను మున్ముందు దానివల్ల చాలా లాభము కలుగగలదు. యుద్ధమారంభమైనదాటినుండియు, మనము చాలా విషయములను గ్రహించితిమి. ఇప్పుడు గ్రహించిన యీ అనుభవజ్ఞానమునంతేను, యుద్ధానంతరం జరుగవలసిన పునర్నిర్మాణమునకై మనము వినియోగించవలెను.

పార్లమెంటులో ఇండియావిషయమై చర్చ

వివిధపక్షముల వైఖరి

లండను, ఏప్రిలు 24:—

డెయిలీహెరాల్డు పత్రికయొక్క రాజకీయవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

జరగనున్న కామన్సుసభా సమావేశంలో ఇండియావిషయమై సమగ్రమైన చర్చ జరుగును. సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు చర్చను ఉపక్రమించుచుతాను ఇండియాకు వెళ్లి జరిపిన రాయబారముల యొక్క పర్యవసానమును గూర్చి సభలో ప్రకటన చేయుదురు.

పార్లమెంటులోని కార్మికపక్ష నాయకులు గోర్డను మాక్డోనాల్డుగారు చేయదలచిన సూచనలనుగూర్చి ఆ కార్మికపక్ష పరిపాలక వర్గ కమిటీ సమావేశమై ఆలోచించును.

బ్రిటిషువారు చెప్పవలసినదంతయు చెప్పిరనియు, ఇకముందు కర్తవ్యమేమిటో ఇక భారతీయులే నిరూపించవలెననియు క్రిప్సుగారు చెప్పిన విషయమును కొందరు ఆమోదిస్తున్నారు. కాని, యీ కార్మికపక్షము లోనే కొందరు తిరిగి తాజాగా భారతదేశ సమస్యను పరిష్కరించుటకు చర్చలను సంప్రదింపులను ప్రారంభింపవలెననుచున్నారు.

"ఇక భారతీయుల జవాబు చెప్పవలసినదేగాని మాదని ఏమీన్నీ లేదు" అనే బ్రిటిషు ధోరణి మంచిదికాదనిన్నీ, "ఏ మాత్రపు స్వల్పావకాశము లభించినప్పటికీ, తిరిగి రాయబారములను సాగించగలము." అనే ధోరణి అవలంబించడం బ్రిటిషువారికి మంచిదనిన్నీ అన్ని పార్టీలలోను ప్రభుత్వ ప్రతికూలపక్షమువారు తెలుపుచున్నారు. జరుగబోవు పార్లమెంటు సమావేశములలో స్టాఫర్డు క్రిప్సుగారు జరిగిన కథంతా వివరించి చెప్పెదరు.

ప్రభువులసభలో డివాన్షయరు ప్రభువు న్నూ ఇండియాకార్యదర్శియున్నూ సైమను ప్రభువున్నూ, ఛాన్సెలరున్ను ప్రభుత్వపక్షమున ఉపన్యసించెదరు. అడిసను ప్రభువు, క్రూప్రభువు, పాలిస్బరీప్రభువు, హెయిలీ ప్రభువు వగైరాలు కూడా ఉపన్యసించెదరు.

కామన్సుసభలో గోర్డను మాక్డోనాల్డుగారు కార్మికపక్షాభిప్రాయమును విశదీకరిస్తారు.

లిబరలుపార్టీ పక్షమున గ్రేహంవైటుగారు ముఖ్యంగా ప్రసంగిస్తారు. సర్ జాన్ వార్‌ఢ్లా మిల్నీ కూడా వర్చలో పాల్గొనవచ్చును.

ఒక అడ్జర్నుమెంటు తీర్మానము ప్రతిపాదింపబడును. దానిమీద యీ చర్చ జరుగును. వోట్లు మాత్రం గైకొనబడవు.

యుద్ధంవిషయమై ప్రకటనయుండదు

రాబోవు పార్లమెంటు సమావేశములలో యుద్ధవిషయమైనచర్చ లుండవు.

చర్చిల్లుగారు మరొకప్రకటన చేయుటకు కొంత కాలవ్యవధిని జరుగనిచ్చెదరు.

బ్రిటనులోని భారతీయులు స్వదేశమునకు పంపివేర్పాట్లు

కృష్ణమీననుగారికి క్రిప్సువాగ్దానం

(ప్రత్యేక విలేఖరి)

లండను, ఏప్రిల్ 26:—

భారత సమితికార్యదర్శి కృష్ణమీనను గారు నిన్న సర్ స్టాఫర్డు క్రిప్సుగారితో చాలాసేపు మాట్లాడినట్లు తెలిసినది. ఏవిషయము మాట్లాడిరో తెలియదుగాని బ్రిటనులో యుద్ధంయూలంగా చిక్కుపడిపోయిన భారతీయులను తిరిగి స్వదేశమునకు పంపుటకు సహాయము చేయునట్లును, తగిన ఏడ్పాటులను జేయునట్లును క్రిప్సుగారు మీనను గారికి వాగ్దానమిచ్చినట్లు తెలియుచున్నది.

బర్మారక్షణార్థులు

(1 వ పేజి తరువాయి)

మణిపూరుమార్గము. ఇప్పటికిని ఈమార్గమున రోజుకు వెయ్యిమంది చొప్పునవచ్చుచున్నారు. ఈమార్గమున వచ్చే, "తెల్లరోడ్డు" "నల్లరోడ్డు" అను విచ్ఛిత్తి జరిగినవి. దానిని తెల్లరోడ్డు అనుట పొరబాటు అనుకొనెదను. ఎందుచేతనగా, ఈ మార్గమున తెల్లవారినేగాక, నల్లవారిలో కూడ కొందరిని రానిచ్చుచున్నారు. కాని వారు శ్వేతజాతీయులవలె దుస్తుల ధరించియుండవలెను. ఈ సందర్భమున ఒక విచిత్రమగు విషయము వారు తెలియవచ్చినది. శ్వేతజాతీయుల పద్ధతిలో దుస్తుల ధరించిన ఒక భారతీయుడు నీమార్గమున రానిచ్చిరి. కాని, అతని భార్య, భారతీయులపద్ధతిలో చీరెను ధరించియుండుటచే, ఆమె నీమార్గమున రానీయమని అడ్డగించిరట. ఇటీవల, దేశీయదుస్తులధరించిన భారతీయుల గూడ నీమార్గమున రానిచ్చుచున్నారు. కాని, ఇంకను అనేకవిధములప విధి నిషేధములను అమలుజరుపుచున్నారు.

'మిట్కినా'నుండి డిబ్రుగర్ వరకును గల విమానమార్గమును గూడ ఇప్పుడు, రక్షణార్థుల ఖాళీచేయుట కుపయోగించుచున్నారు. ఈ మార్గమున వచ్చువారు కొందరు చాలాఅధికమగు రేటు చెల్లింపవలసివచ్చుచున్నది. మరికొందరు వుచితముగనే తీసుకొని రాబడుచున్నారు. మిట్కినానుండి ఒకరోజున 600 మంది ఈ మార్గమున దిగిరి. వీరిలో 300 మంది భారతీయులు. మిగిలినవారు ఆంగ్లో-బర్మనులు.

ఇండియా త్రోవయందు చిన్నఉద్యోగులు, పోలీసులు, ప్రయాణికులను చిక్కులపెట్టుచున్నటులును, కొన్నిసందర్భములలో వత్తిడిచేసి బలవంతముగ డబ్బులాగుకొనుచున్నటులను గూడ తెలియుచున్నది. వైద్యసహాయ మింకను సరిగలేదు. కొందరు డాక్టర్లు మందులులేకుండ అనుటకు పంపబడిరి. ఇటీవల నీవ్యవహారములన్నియు చాలవరకు సంస్కరింపబడినటుల తెలియుచున్నది అయినను, పరిస్థితు లింకను చాల అధ్వాన్నముగనున్నవి. రక్షణార్థులందరను ఒక్కచోట చేర్చి, వారి యోగక్షేమములను కనుగొను యేర్పాటు లింకను కనుపింపవు. కొన్ని సందర్భములలో, ఎన్నియో రోజులు వేచియున్నగాని, కొన్ని మజిలీలనుండి ముందుకు సాగిపోవుటకు అనుమతి లభింపదు. మిట్కినాయందు ఇండ్లన్నియు యూరోపియనులకు ప్రత్యేకింపబడెను. భారతీయులు ఏ చెట్టునీడనో తల దాచుకొనవలసియున్నది. రక్షణార్థులను పంపివేయుటకుగాను ప్రభుత్వమువారు చాల మొత్తములను యూరపియను ప్లాంటర్ల కొసగుచున్నటుల తెలియుచున్నది. భారతీయరక్షణార్థుల యోగక్షేమముల జూచుట ఐరోపియనులకు సాధ్యముగాదు. ఎన్నియో ధార్మికసంస్థలిట్టి సహాయమును గాంచుచుండ, వారిని వదలి ప్లాంటర్లకీ సొమ్ము కొసగుట చాల ఆక్షేపణీయము. రక్షణార్థులకు సహాయమొనర్చు సంస్థలకు సంబంధించినవారిని జర్మా సరిహద్దు వరకును కూడ వెళ్లనిచ్చినయెడల వారి కష్టములు చాలవరకు తగ్గవచ్చును. దిబర్గరులో రక్షణార్థులలో స్త్రీలకు సహాయము చేయుటకు కొంతమంది స్త్రీ వర్తకులు కూడా వుండవలెను.

ఉద్యోగుల అసమర్థత

మియాదికియనాలో భారతీయరక్షణార్థులకు సహాయముచేయుటకు కొంతమంది భారతీయులు కూడా వుండవలెను. ఇప్పుడు బర్మాలో సైనికాధికారుల పరిపాలనమే జరుగుతూవుంది. వారు రక్షణార్థులందరిని వెంటనే వీలైనంతత్వరగా పంపివేయవలెనని వారు కోరకతప్పదు. వారికి యీ విషయంలో ఇండియను వర్తకులు సర్వవిధములా సహాయంచేస్తారు. రక్షణార్థుల విషయంలో ప్రభుత్వోద్యోగులు సరియైన యేర్పాటులు చేయడములేదు. వారికి అసమర్థత పక్షపాతముకూడా వున్నాయి. ఇతరులు తమకంటె చాలా బాగా పనిచేస్తారని వీరు వెంటనే తెలుసుకుంటే యీసమస్య వెంటనే పరిష్కారమవుతుంది.

రక్షణార్థులకు పనులు

వీరినందరిని ఇండియాకు తీసుకొనివచ్చిన తరువాత వారు ధనార్జనముచేసి జీవించుటకు వారికి పనులను సమకూర్చవలెను. ఇపుడున్న స్థలాలలో వీరికి పనులు కరువగుటయే వీరిలో యిష్టపడిన వారినందరిని కలిపి ఒక స్థలంలోనే వుంచవలెను. అక్కడనే వీరికి పనులను సమకూర్చవలెను. నాచెరుకుతోటలలోను తన చక్కెర ఫ్యాక్టరీలలోను 10 వేల మందికి పనులిస్తానని నేను ఆసామి దొరతనమువారికి తెలియజేస్తే వారు అంగీకరించలేదు" అని వక గొప్పవ్యాపారస్థుడు నాతో చెప్పాడు.

యూరోపియనులకు ఆంగ్లో ఇండియనులకు పనులు

ఇండియాకు వచ్చిన యూరోపియనులకున్నూ ఆంగ్లో-ఇండియనులకున్నూ రాష్ట్రీయ దొరతనాలవారు పనులను సమకూరుస్తున్నారని నాకు తెలిసింది. బర్మాసివిలు సర్వీసువారిని వెంటనే ఇండియా సివిలు సర్వీసులో చేరుస్తున్నారు.

న్యూకాలిడోనియా

ఫ్రెంచిలంకరక్షణకై అమెరికా సేనలు

స్థానికాధికారుల ఆమోదముతో సేనలు దిగుట

వాషింగ్టను, ఏప్రిలు 25:—

పైరృతిపసిఫిక్‌లో ఫ్రెంచివారికి చెందినన్యూకాలిడోనియా లంకలో అమెరికను సేనలు దిగినవని అధికారరీత్యా తెలుపబడెను.

యుద్ధశాఖ ప్రకటన

పైరృతిపసిఫిక్‌లో ఫ్రెంచివారికి చెందిన న్యూకాలిడోనియాలంకలో అమెరికను సేనలు ఆలంకరక్షణకు తోడ్పడును. స్థానికాధికారుల ఆమోదముతో ఆసేనలు అక్కడికి పంపబడినవని అని అమెరికాయుద్ధము ప్రకటన గావించిరి.



రష్యను విజృంభణ

(*)

ఓరెలు రైలుమార్గమును ఛేదించుట

ఫిన్నిషు రంగమున సోవియటుజయము

విషీ, ఏప్రియల్ 25:—

కర్స్కుపై ఈశాన్యమున 20 మైళ్లలోనున్న ఫలేజువైపుగా గురువారంనాడు రష్యనులు పెద్దవోటు ప్రారంభించిరని ఇస్తాంబూలునుండి విషీ వార్తాసంఘమునకు తంతి వచ్చినది. ఒకచోట ఓరెలు–కర్స్కు రైలు మార్గము ఛేదించబడినది. కర్స్కురక్షణలు పక్కవాటుగా చుట్టివేయుట రష్యనుల ఉద్దేశంగానున్నట్లున్నది. కర్స్కు–అల్బటావు రస్తాలో దారుణమైన యుద్ధం జరుగుచున్నది.

ఫిన్నిషురంగమున సోవియటు జయం

లండను, ఏప్రిల్ 26:—

బురదసేలలో నడుచుట కష్టంగానున్నా ఫిన్నిషుసేనలపై సోవియటుదాడులు భీకరముగా జరుగుచున్నవి. ఎర్రసైనికులు "దెబ్బ వెంట దెబ్బ" తగిలించుచున్నారు– అని ఇవాళ మాస్కోవార్తలు వచ్చినవి. ఈచర్యలలో ఒక ముఖ్యమైనపెట్టిరోరకు తీవ్రమైన పోరాటము జరిగినది. ఆఖరుకు సోవియటు సైనికులు ఆపెట్టెను పట్టుకొనిరి. ఫిన్నిషు రంగమున ఎర్రసైన్యము ఇంకా అనేక జయప్రదమైన స్థానిక చర్యలను జరిపినట్లు తెలుపబడినది. కాని, మంచు కరగుచుండుటవల్ల యుద్ధచర్యలకు అడ్డుగానున్నదని బర్లిను వార్తలు పలుమారు నొక్కిచెప్పుచూ స్విర్ రంగమున (ఫిన్నిషు రంగమున అతి దక్షిణభాగము) మంచు కరగి నేళం వరదలై నందున సంచలనము పూర్తిగా ఆగిపోయినదని ఇవాళ గట్టిగా తెలిపినది. లాప్లండు రంగమున నేల స్థితి బాగాలేకున్నా, జయములు కలిగినట్లు బర్లిను వార్త తెలిపినది.

మధ్యరంగమున సోవియటు స్థానములపై గట్టి డైవుబాంబరు జట్లును వినియోగించినట్లు కూడా బర్లిను వార్తలు తెలిపినవి.

జర్మనులు జ్వాలాముఖులను వాడుట

మాస్కో, ఏప్రిల్ 25:—

ఏప్రిలు 24రాత్రి యుద్ధరంగమున ముఖ్యమూర్పులేమీ జరగలేదని యాసోవియటు మిట్టమధ్యాహ్న ప్రకటన తెలిపినది.

అనుబంధ ప్రకటన యిట్లు తెలిపినది:

పడమటిరంగమున ఒకప్రాంతమున జర్మనులు జ్వాలాముఖులను వాడినట్లు తెలిసినది. జర్మను కాల్బలము జ్వాలాముఖులు, విమానముల సహాయంతో పదేపదే దాడులు జరిపెను. కాని వారికి అమితనష్టంతో ఆదాడులు తిరుగగొట్టబడినవి.

కాలినిన్‌రంగమున జర్మను జనులుదాడిని సోవియటుశత్రువులు తిరగగొట్టినవి. జర్మనులు యుద్ధభూమిలో 200 మంది హతులను వదలిపెట్టిరి. తుపాకిగాల్చి ఒక రష్యను సార్జెంటు జర్మను రవాణా విమానమును కాల్చెను.

శ్వేతరష్యాలో గోరిల్లాదళములు జర్మనులు రైతులనుండి దోచి కూడపెట్టిన ఆహారపదార్థములు గలట్రోరుపై జయప్రదంగా దాడిజరిపిరి. కాపలా వారిని సుందు పేల్చకుండా గోరిల్లాలు హతమార్చి, ఆహారపదార్థములను రైతులకు తిరిగి యిచ్చివేసిరి. జర్మనులు ఒక శిక్షాదళమును పంపిరి. కాని, జర్మనులకు 284 జననష్టంతో దానిని గోరిల్లాలు ఓడించిరి.

భారతీయులకు పనులులేవు

రాష్ట్రీయ దొరతనాలవారు అన్నిజాతులవారికిన్నీ సహాయము చేయవలసినదే. దానికి నాకేమీ అభ్యంతరం లేదుకాని వీరు భారతీయులకు పనులను సమకూర్చపోవడము మిక్కిలి అనుచితము. ఇది సహింపదగిన పద్ధతి కాదు.

ఆసాములో ఆహారపదార్థముల కరవు

ఆసాములో యిప్పుడు శాకపోకల సౌకర్యాలు సరిగాలేవు. అందువల్ల ఆహారపదార్థములు ప్రజలకు లభించడంలేదు. ప్రజలు చాలా కష్టపడుచున్నారు.

700 మంది కార్మికులకు మూడురోజులపాటు ఆహారమును సమకూర్చకపోవుట

కొన్ని వారాలకు పూర్వము ఆసాములో తేయాకు తోటలలో పనిచేస్తున్న 700 మంది కార్మికులను ప్రభుత్వోద్యోగులు మణిపూరు రోడులో పనిచేయుటకు ట్రెయినుమీద దిబ్రూగారుకు తీసుకొని వెళ్లారు. వారందరు పండుచేరారు. మూడురోజులవరకు ట్రెయిను రానందున వారందరు అక్కడ వుండిపోవలసి వచ్చింది. వారికి ఆహారమును సమకూర్చడమును గురించి వుద్యోగులెవరూ ఆలోచించలేదు. వారు వుండడానికి యీర్పాను సమకూర్చలేదు– అని నాతో ఒక స్నేహితుడు చెప్పాడు.

మద్రాసు గవర్నరు బ్రాడ్‌కాస్టు

మద్రాసు, ఏప్రిలు 26:—

రేపు 27 వ తేదీ సోమవారంసాయంత్రం 6–15గంటలకు మద్రాసు ఆలిండియారేడియో స్టేషనునుంచి ప్రస్తుతపరిస్థితులపై గవర్నరు గారు మాట్లాడెదరు. ఈ బ్రాడ్‌కాస్టు ఉపన్యాసమున 211, 60.98 మీటర్లమీద వినవచ్చును. ఈ ఉపన్యాసాన్ని దేశభాషలలో తరువాత బ్రాడ్‌కాస్టు చేసెదరు.

భగవద్గీత – బైబులు – కొరాను

కాండవ ముద్రణము 1028 పుటలు రు. 2–8–0
శ్రీకృష్ణ చైతన్యావతారము రు. 2–0–0
మహాపురుషుల జీవితములు రు. 2–8–0
మూడు ఒకేసారి కొనేవారికి రు 4–8–0 పోస్టేజి 1–6–0.
వి.వి. రత్నశర్మ, దుర్గాఅగ్రహారం, బెజవాడ.

లిబియాలో గస్తీచర్యలు

శత్రుదళములపై విమానదాడులు

టోబ్రూకు రక్షణకు దక్షిణాఫ్రికా సేన పూనుట

కైరో, ఏప్రిలు 25:—

"మామూలు గస్తీ చర్యలు జరిగినవి" అని శనివారంనాటి మధ్యప్రాచ్య సైన్యాధికార ప్రకటన తెలిపినది. విమానశాఖవారిట్లు తెలిపిరి:-

"శుక్రవారంనాడు పైరినేకా ముందరి ప్రాంతములలోని శత్రు మోటారు సైనిక దళములపైన, సుకాముల పైన, సైనికులపైన ఫైటర్లుబెబ్బతీసినవి. గజలాదక్షిణమున కూడ జర్మను ఫైటరు కూల్చబడెను. మరొక శత్రువిమానము పాడయినది. గురువారం రాత్రి బెంఘాజీ హార్బరుపైన మరల దాడి జరుపబడెను. ఆదేరాత్రి సిసిలీలోని కోసిసో విమానాశ్రయంపై బాంబులు వేయబడెను. ఈ అన్నిచర్యలందు మన విమానములు క్షేమముగా తిరిగి రాలేదు."

రోము ప్రకటన

రోము, ఏప్రిలు 25:—

పైరినేకాలో వాతావరణస్థితి మరింత అధ్వాన్నమైనది. ముఖ్యమైనవిషయ మేమీ జరగలేదు. అతిబలిష్ఠమైన విమానజట్లు మాల్టాపై మరల విజృంభణ ప్రారంభించినవి, అని ఒక అధికారప్రకటన తెలిపినది.

టోబ్రూకు రక్షణ

జోహాన్సుబర్గు, ఏప్రిలు 25:—

7 నెలలుగా ఒక ఆస్ట్రేలియను డివిజను రక్షించుచుండిన టోబ్రూకు రక్షణకు ఇప్పుడు ఒక దక్షిణాఫ్రికా డివిజను పూనుకొన్నదని ఇవాళ దక్షిణాఫ్రికా ప్రధాని జెనరలు స్మట్సు తెలిపెను. ఆస్ట్రేలియను తెంత ప్రశస్తంగా పనిచేసిరో, దక్షిణాఫ్రికా సైనికులుకూడ అంత ప్రశస్తంగానే పనిచేసెదరనుటకంటె ఎక్కువ కోరనని అతడు చెప్పెను.

ఆంజక్ స్మారకప్రార్థన సందర్భమున జోహాన్సుబర్గులో జెనరలు స్మట్సు మాట్లాడుచూ, "ఆస్ట్రేలియా, న్యూజిలాండులను జయించుటకు శత్రువుచేసిన యెట్టి పన్నాగములున్నూ సఫలం కావని నా నమ్మకము. అందుకుంటిని నా కెంతమాత్రం సందేహం లేదు. ఆంజక్ దినమున ఆస్ట్రేలియా న్యూజిలాండు ప్రజలకు ఇవ్వవలసిన సందేశము అమరధైర్యము, అచంచలదీక్ష, తమ జాతిగౌరవమును నిలబెట్టుట, స్వాతంత్ర్యపతకమున విశ్వాసంగా నుండుట, అని అతడు తెలిపెను.

మోర్సుబీ రేవుపై భీకర విమానయుద్ధము

లే విమానభూమిపై మిత్రమండలి దాడులు

ఫిలిప్పయిన్సు గురించి మౌనము

మెల్బోర్నుక్, ఏప్రిల్ 25:—

నిన్న (శుక్రవారం) పోర్టు మోర్సుబీ మీదుగా భీకరమైన విమానయుద్ధం జరిగింది మిత్రమండలి విమానములు లేపైన దాడి జరిపినవి.

శనివారంఉదయం అధికారప్రకటన ఇట్లు తెలిపినది.

న్యూబ్రిటను:— విమానఘర్షణలు జరగలేదు.

పోర్టుమోర్సుబీ:— నిన్న మిట్టమధ్యాహ్నం 70 రకం ఫైటర్లు దాడిజరిపినవి. మన ఫైటర్లు వాటిని జయప్రదంగా అడ్డగించినవి. రక్తప్రవాహంతోకూడిన పోరాటం జరిగినది.

లే:— మనవిమానములు విమానభూమిపై బాంబులు వేసినవి.

ఫిలిప్పైన్సు:— కారిగిడారులో శతఘ్ని ద్వంద్వయుద్ధము జరుగుచున్నది. శత్రువిమానములు చురుకుగా తిరిగినవి.

పానే:— మార్పు ఏమీలేదు.

మిండానో:— మార్పు లేదు.

అమెరికాలో ఫిలిప్పయిన్సుగురించి మౌనం

వాషింగ్టను, ఏప్రిల్ 25:—

ఇవాళకూడ యుద్ధశాఖప్రకటన చెలువడలేదు. ఫిలిప్పయిన్సు యుద్ధంగురించి మౌనం వహించుట ఇది మూడోదినము. ఆస్ట్రేలియా నుండి జెనరలు మెకార్థరు ప్రకటనలో ఫిలిప్పయిన్సుగురించి తెలిపినసంగతులపై వాషింగ్టను సైనికప్రతినిధి ఏమీవ్యాఖ్యచేయలేదు యూదుస్థలములలో ప్రతిఘటన సాగుచు, యుద్ధపరిస్థితి మారనట్లున్నది.

నార్వేనావ అట్లాంటికులో పాడయినది

రెండు వర్తకనావలు ముంచబడినవి

వాషింగ్టను, ఏప్రిలు 25:—

నావికాశాఖవారిట్లు తెలిపిరి:—

అట్లాంటిక్ కోస్తా ప్రాంతమున శత్రు జలాంతర్గామికిన్నీ, ఒక చిన్నజాల్వే వర్తకనావకున్నూ ఫిరంగియుద్ధం జరిగినది. రెండున్నూ వదుస్తునే పోరాడినవి. ఆవర్తకనావ పాడయినది. కాని స్వశక్తితోనే అది భద్రంగా తూర్పుకోస్తాలో ఒకరేవుకు చేరినది. మరి వివరములు తెలియలేదు.

అట్లాంటిక్ కోస్తా ప్రాంతమున రెండు మధ్యరకం వర్తకనావలు టార్పెడో చేయబడినవి. వాటిలో మిగిలినవారు తూర్పు కోస్తాలో ఒక రేవున దింపబడిరి.

బ్రిటనులోని భారతీయులు

(1 వ పేజి తరువాయి)

ఇండియాకు వెళ్లి జరిపిన రాయబారములు చాలా ప్రయోజనకరములైనవని మంచిగుణమివ్వగలననియు కొంతకాలము పోయినపిమ్మట మనము గ్రహించగలము. బ్రిటిషువారు త్రికరణశుద్ధిగా వ్యవహరిస్తున్నారనే విషయమును క్రిప్సు వెల్లడించెను. ఈ సదుద్దేశనిరూపణమే ఉత్తరోత్తర ఎక్కువగా అక్కరకు రాగలదు. సద్యః ప్రయోజనకరం కన్పించకపోయినను మున్ముందు దానివల్ల చాలా లాభము కలుగగలదు. యుద్ధమారంభమైనదాటినుండియు, మనము చాలా విషయములను గ్రహించితిమి. ఇప్పుడు గ్రహించిన యీ అనుభవజ్ఞానమునంతేను, యుద్ధానంతరం జరుగవలసిన పునర్నిర్మాణమునకై మనము వినియోగించవలెను.

పార్లమెంటులో ఇండియావిషయమై చర్చ

వివిధపక్షముల వైఖరి

లండను, ఏప్రిలు 24:—

డెయిలీహెరాల్డు పత్రికయొక్క రాజకీయవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

జరగనున్న కామన్సుసభా సమావేశంలో ఇండియావిషయమై సమగ్రమైన చర్చ జరుగును. సర్ స్టాఫర్డు క్రిప్సుగారు చర్చను ఉపక్రమించుచుతాను ఇండియాకు వెళ్లి జరిపిన రాయబారముల యొక్క పర్యవసానమును గూర్చి సభలో ప్రకటన చేయుదురు.

పార్లమెంటులోని కార్మికపక్ష నాయకులు గోర్డను మాక్డోనాల్డుగారు చేయదలచిన సూచనలనుగూర్చి ఆ కార్మికపక్ష పరిపాలక వర్గ కమిటీ సమావేశమై ఆలోచించును.

బ్రిటిషువారు చెప్పవలసినదంతయు చెప్పిరనియు, ఇకముందు కర్తవ్యమేమిటో ఇక భారతీయులే నిరూపించవలెననియు క్రిప్సుగారు చెప్పిన విషయమును కొందరు ఆమోదిస్తున్నారు. కాని, యీ కార్మికపక్షములోనే కొందరు తిరిగి తాజాగా భారతదేశ సమస్యను పరిష్కరించుటకు చర్చలను సంప్రదింపులను ప్రారంభింపవలెననుచున్నారు.

"ఇక భారతీయుల జవాబు చెప్పవలసినదేగాని మాదని ఏమీన్నీ లేదు" అనే బ్రిటిషు ధోరణి మంచిదికాదనిన్నీ, "ఏ మాత్రపు స్వల్పావకాశము లభించినప్పటికీ, తిరిగి రాయబారములను సాగించగలము." అనే ధోరణి అవలంబించడం బ్రిటిషువారికి మంచిదనిన్నీ అన్ని పార్టీలలోను ప్రభుత్వ ప్రతికూలపక్షమువారు తెలుపుచున్నారు. జరుగబోవు పార్లమెంటు సమావేశములలో స్టాఫర్డు క్రిప్సుగారు జరిగిన కథంతా వివరించి చెప్పెదరు.

ప్రభువులసభలో డివాన్షయరు ప్రభువున్నూ ఇండియాకార్యదర్శియున్నూ సైమను ప్రభువున్నూ, ఛాన్సెలరున్ను ప్రభుత్వపక్షమున ఉపన్యసించెదరు. అడిసను ప్రభువు, క్రూప్రభువు, పాలిస్బరీప్రభువు, హెయిలీ ప్రభువు వగైరాలు కూడా ఉపన్యసించెదరు.

కామన్సుసభలో గోర్డను మాక్డోనాల్డుగారు కార్మికపక్షాభిప్రాయమును విశదీకరిస్తారు.

లిబరలుపార్టీ పక్షమున గ్రేహంవైటుగారు ముఖ్యంగా ప్రసంగిస్తారు. సర్ జాన్ వార్‌ఢ్లా మిల్నీ కూడా వర్చలో పాల్గొనవచ్చును.

ఒక అడ్జర్నుమెంటు తీర్మానము ప్రతిపాదింపబడును. దానిమీద యీ చర్చ జరుగును. వోట్లు మాత్రం గైకొనబడవు.

యుద్ధంవిషయమై ప్రకటనయుండదు

రాబోవు పార్లమెంటు సమావేశములలో యుద్ధవిషయమైనచర్చ లుండవు.

చర్చిల్లుగారు మరొకప్రకటన చేయుటకు కొంత కాలవ్యవధిని జరుగనిచ్చెదరు.

అడ్రెసు మార్పు

హిందూస్తాన్ కో-ఆపరేటివు

ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్.

(మద్రాసు బ్రాంచి)

ఈ సొసైటీయొక్క పాలసీదార్లకు, యితర కన్‌స్టిట్యూయంట్లకు యిందు మూలముగా తెలియజేయునదేమనగా ప్రస్తుత పరిస్థితులవలన యీ పై బ్రాంచి

7/67, జైల్‌రోడ్డు, కోయంబత్తూరు

నకు శాఖాలికముగా మార్చబడును. ది 1942 సం॥ ఏప్రిల్ 27-వ తేదీ లగాయతు ఈ ఆఫీసు అక్కడ పనిజేయును. ఎల్లరు తమ వుత్తరప్రత్యుత్తరములను, రెమిటెన్సులను యీ కొత్త అడ్రసునకు పంపుకొనవలసినది.

మద్రాసు పట్టణములోని పాలసీదారులు తమతమ ప్రీమియములను ఇండియన్ బ్యాంక్, ఎస్ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, పురసువాకం, త్యాగరాయనగర్ బ్రాంచీలలో చెల్లించుకొనవచ్చును.

మద్రాసు
23-4-42

బ్రాంచి మానేజరు,
హిందూస్థాన్ లైఫ్ ఆఫీసు, మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty Street Madras